
# క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption

హైదరాబాద్
16-9-2026
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:16
సంచిక:176

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD


## మూసీ పునరుజ్జీవనంలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారం కోరుతున్నాం

- ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో సీఎం భేటీ
- వారసత్వ కట్టడాల పరిరక్షణలో ఫౌండేషన్ కీలక పాత్రలిలి
- సిటీ కాలేజ్, ఉస్మానియా భవనాల పునరుద్ధరణకు సహకారం
- మూసీ నది అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు తెలంగాణ గ్లోబల్ సమ్మిట్
- సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌కు సీఎం ఆహ్వానం



హైదరాబాద్: తెలంగాణ వారసత్వ సంపద పరిరక్షణ, మూసీ నది పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి కీలక అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టి సారించారు. తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌తో ముఖ్యమంత్రి సమావేశమ య్యారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో చేపడుతున్న వారసత్వ పరిరక్షణ, మూసీ పునరుజ్జీవన కార్యక్రమా లతో పాటు భవిష్యత్ నగర నిర్మాణ ప్రణాళికలను ముఖ్యమంత్రి వివరించారు. వారసత్వ కట్టడాల పునరు ద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ అందిస్తున్న సేవలను ప్రశంసించారు. తెలంగాణ వారసత్వ సంపదను కాపాడటంలో ఫౌండేషన్ కీలక పాత్ర పోషిస్తోందని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అగా ఖాన్ ఫౌండేషన్‌పై తమకు అత్యంత గౌరవం ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే రాష్ట్ర శాసనమండలి భవనాన్ని

(మిగతా 2వ పేజీలో)



## యూపీఐపై ఇక చార్జీల మోత

- రూ.2 వేల దాటితే ఎండీఆర్ వడ్డింపు
- వ్యాపారులపై 0.4 శాతం రుసుము
- రూ.75 వేలపై గరిష్ఠంగా రూ.300
- కీలక సేవల చెల్లింపులపై రూ.5
- వినియోగదారులకు నేరుగా భారం లేదు
- అక్టోబర్ 15 నుంచి కొత్త విధానం

హైదరాబాద్: దేశంలో దాదాపు ఆరేళ్లుగా కొనసాగుతున్న ఉచిత యూపీఐ చెల్లింపుల విధానంలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. వ్యక్తుల నుంచి వ్యాపారులకు రూ.2 వేలకుపైగా జరిగే యూపీఐ చెల్లింపులపై 0.4 శాతం మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రూ.75 వేలకుపైగా విలువైన యూపీఐ చెల్లింపులపై ఎండీఆర్‌ను గరిష్ఠంగా రూ.300గా నిర్ణయించింది. ఈ కొత్త విధానం అక్టోబర్ 15 నుంచి అమల్లోకి రానుంది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ, భారత జాతీయ చెల్లింపుల సంస్థ (ఎన్‌పీసీఐ) సంయుక్తంగా నోటిఫికేషన్ విడుదల చేశాయి. అయితే రూ.2 వేలలోపు వ్యక్తుల నుంచి వ్యాపారులకు చేసే చెల్లింపులు, వ్యక్తుల మధ్య జరిగే లావాదేవీలు, చిరు వ్యాపారులకు ఎండీఆర్ వర్తించదని

(మిగతా 2వ పేజీలో)



## ఆళ్ల నాని హఠాన్మరణం!

- గుండెపోటుతో విశాఖలో మృతి
- తీవ్ర విషాదంలో అభిమానులు
- మృదుస్వభావిగా గుర్తింపు

క్రైమ్ మిర్రర్, విశాఖపట్నం: ఏపీ రాజకీయాల్లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం, మాజీ మంత్రి ఆళ్ల కాళీ కృష్ణ శ్రీనివాస్ అలియాస్ నాని మంగళవారం గుండెపోటుతో మరణించారు. విశాఖలో తన నివాసంలో ఉండగా ఆయన ఒక్కసారిగా తీవ్ర గుండెపోటుకు గురయ్యారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేశారు. అప్పటికే ఆయన తుది శ్వాస విడిచారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు. ఆళ్ల నానిగా అందరికీ సుపరిచితులు. ఆయన ఆకస్మిక మరణంతో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాతో

### మావోయిస్టు డివిజన్ కమిటీ సభ్యురాలు
## నక్కా సుశీల రాణి లొంగుబాటు

- నిజామాబాద్ సీపీ ముందు లొంగిపోయిన నక్కా సుశీల
- తెలంగాణలో మావోయిస్టులు పూర్తిగా దెబ్బతిన్నారన్న పోలీసు అధికారులు
- మరో ముగ్గురు తెలంగాణ నేతలే అజ్ఞాతంలో ఉన్నారని వెల్లడి



## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.. కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

- ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- 630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ



## ఎర్రవల్లి కేసులో నిందితుల అరెస్టుపై హైకోర్టు బ్రేక్

- నోటీసులు ఇచ్చి దర్యాప్తు చేయాలని ఆదేశం
- ఏడేళ్లలోపు శిక్ష వర్తించే కేసులపై పోలీసులను నిలదీసిన కోర్టు
- సుప్రీంకోర్టు మార్గదర్శకాలు పాటించాలని స్పష్టీకరణ
- అరెస్టులపై పోలీసుల తీరును తప్పుబట్టిన హైకోర్టు



## పరస్పర సున్నితత్వం పాటించాలి

- జిన్‌పింగ్‌తో భేటీలో భారత్ ఆందోళనలు ప్రస్తావించిన ప్రధాని మోదీ
- బ్రిక్స్ సదస్సులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో ప్రధాని మోదీ భేటీ
- పరస్పర గౌరవం, ప్రయోజనం, సున్నితత్వం అవసరమని మోదీ స్పష్టీకరణ
- భారత్ ఆందోళనలను జిన్‌పింగ్ దృష్టికి తీసుకెళ్లిన ప్రధానమంత్రి
- శత్రువులుగా కాదు, భాగస్వాములుగా ఉండాలని నిర్ణయించుకున్నట్లు చైనా వెల్లడి

న్యూఢిల్లీలో జరుగుతున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌తో భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఇరు దేశాలు పరస్పరం ఆందోళనలను అర్థం చేసుకుని, సున్నితత్వంతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని ప్రధాని మోదీ ఉద్ఘాటించినట్లు భారత విదేశాంగ శాఖ (ఎంఈఏ) వెల్లడించింది. ఈ భేటీకి సంబంధించిన వివరాలను విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి

(మిగతా 2వ పేజీలో)





## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు: కేటీఆర్

- సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్
- పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్
- రేవంత్ పాలనతో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని మండిపాటు

హైదరాబాద్ : హైదరాబాద్‌లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న

(మిగతా 2వ పేజీలో)

### ధ్వజారోహణంతో మొదలైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు..
## పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం చంద్రబాబు

- తిరుమలలో బ్రహ్మోత్సవాల శోభ
- ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేసిన వేదపండితులు
- కుటుంబ సభ్యులతో కలిసి విచ్చేసిన చంద్రబాబు
- రాష్ట్ర ప్రభుత్వం తరఫున పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం



కలియుగ దైవం తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు మంగళవారం సాయంత్రం ధ్వజారోహణంతో అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇదే సమయంలో, రాష్ట్ర ప్రభుత్వం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు స్వామివారికి పట్టువస్త్రాలు





## ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదం..
## నిందితులను అరెస్ట్ చేయొద్దన్న హైకోర్టు

ఎర్రవల్లి పసుపు నీళ్ల వివాదంలో తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఈ కేసులో నిందితులను వెంటనే అరెస్టు చేయొద్దని ధర్మాసనం ఆదేశించింది. కేవలం నోటీసులు ఇచ్చి దర్యాప్తు కొనసాగించాలని పోలీసులకు స్పష్టం చేసింది. ఏడేళ్లలోపు శిక్ష పడే సెక్షన్ల కింద కేసులు నమోదైనప్పుడు నిందితులను ఎలా అరెస్టు చేస్తారని హైకోర్టు ప్రశ్నించింది. ఈ విషయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు స్పష్టంగా ఉన్నాయని గుర్తుచేసింది. వాటిని పక్కనపెట్టి అరెస్టులకు ఎలా వెళతారని పోలీసుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసింది. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించవద్దని హెచ్చరించింది. మాజీ సీఎం కేసీఆర్ ఫామ్‌హౌస్ ఉన్న ఎర్రవల్లి ప్రాంతంలో కాంగ్రెస్ నిర్వహించిన నిరసన కార్యక్రమం తర్వాత ఈ వివాదం మొదలైంది. నిరసన జరిగిన ప్రాంతాన్ని బీఆర్ఎస్ కార్యకర్తలు పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. ఈ ఘటన రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ నేతలు, స్థానికుల ఫిర్యాదులతో పోలీసులు కేసు నమోదు చేశారు. వివిధ సెక్షన్ల కింద కేసులు పెట్టారు. నిందితులను అరెస్టు చేసేందుకు పోలీసులు ప్రయత్నించడంతో వారిలో కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై మంగళవారం విచారణ జరిపిన ధర్మాసనం.. నిందితుల అరెస్టుపై స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. తదుపరి చర్యలను నిబంధనలకు అనుగుణంగా చేపట్టాలని పోలీసులను ఆదేశించింది.

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు..
## కాంగ్రెస్ ఓటమి ఖాయం: కవిత

ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు.

## మావోయిస్టు డివిజన్ కమిటీ
## సభ్యురాలు నక్కా సుశీల రాణి లొంగుబాటు

దశాబ్దాలుగా వామపక్ష తీవ్రవాదంలో అత్యంత కీలక పాత్ర పోషించిన సీనియర్ నాయకురాలు, డివిజన్ కమిటీ సభ్యురాలు నక్కా సుశీల రాణి (అలియాస్ లత/లలిత/రేలా/జ్యోతి) లొంగిపోయారు. నిజామాబాద్ సీపీ సాయిచైతన్య ఎదుట ఆమె మంగళవారం అధికారికంగా లొంగిపోయారు. సుశీల సరెండర్‌తో మావోయిస్టుల పునర్నిర్మాణ సామర్థ్యం పూర్తిగా దెబ్బతిన్నదని, ఇది రాష్ట్రంలో వామపక్ష తీవ్రవాద పతనానికి ముగింపు దశగా నిలిచిందని పోలీసులు అభివర్ణించారు. ఈ చారిత్రాత్మక పరిణామంతో 2026 సంవత్సరం తెలంగాణ పోలీసు శాఖ పోరాటంలో ఒక కీలక మలుపుగా మారింది. స్పెషల్ ఇంటెలిజెన్స్ బ్రాంచ్ (ఎస్ఐబీ), గ్రేహౌండ్స్, జిల్లా పోలీసుల సమన్వయంతో సాగించిన వ్యూహాత్మక చర్యల వల్ల ఈ ఏడాది ఇప్పటి వరకు రికార్డు స్థాయిలో మొత్తం 266 మంది అజ్ఞాత మావోలు హింసామార్గాన్ని వీడి లొంగిపోయారు. ఈ ఏడాది లొంగిపోయిన వారిలో ముగ్గురు కేంద్ర కమిటీ సభ్యులు, 12 మంది రాష్ట్ర కమిటీ సభ్యులు, ఒక ప్రాంతీయ కమిటీ సభ్యుడు, 25 మంది డివిజనల్ కమిటీ కార్యదర్శులు/సభ్యులు ఉన్నారని పోలీసులు తెలిపారు. వీరితో పాటు 94 మంది ఏరియా కమిటీ సభ్యులు, 131 మంది సాధారణ మావోయిస్టులు లొంగిపోవడంతో పార్టీ నెట్‌వర్క్ అగ్రస్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు పూర్తిగా ఛిన్నాభిన్నమైందని వెల్లడించారు. ప్రస్తుతం తెలంగాణకు చెంది బయటి రాష్ట్రాల్లో పనిచేస్తున్న ముప్పాళ్ల లక్ష్మణ్‌రావు (గణపతి), జడె రత్న బాయి (సుజాత), వార్త శేఖర్ (మంగు) అనే ముగ్గురు నేతలు మాత్రమే అజ్ఞాతంలో మిగిలారని పోలీసులు ధ్రువీకరించారు. సుశీల రాణి లొంగుబాటుతో మావోయిస్టు పార్టీ పూర్తిగా బలహీన పడిందని... అజ్ఞాతంలో ఉన్న మిగిలిన వారందరూ తెలం గాణ ప్రభుత్వం అందిస్తున్న లొంగుబాటు, పునరావాస విధానాన్ని ఉపయోగించుకుని సాధారణ జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసు శాఖ విజ్ఞప్తి చేసింది.

## ఆళ్ల నాని హఠాన్మరణం!

పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆయన అభిమానులు, రాజకీయ నాయకులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు.

**కాంగ్రెస్ ద్వారా ఎంట్రీ..**

కాంగ్రెస్ పార్టీ ద్వారా పొలిటికల్ ఎంట్రీ ఇచ్చారు ఆళ్ల నాని. దివంగత రాజశేఖరరెడ్డి నానిని ఎంతగానో ప్రోత్సహించారు. 2004, 2009 ఎన్నికల్లో ఏలూరు శాసనసభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు వరుసగా గెలిచారు నాని. వివాదరహితుడిగా, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండే ప్రజానాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. రాజశేఖర్ రెడ్డి మరణానంతరం ఆయన జగన్ వెంట అడుగులు వేశారు. 2013లో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2014 ఎన్నికల్లో ఓడిపోయిన ఆయన 2019లో వైసీపీ తరఫున గెలిచారు. జగన్ ప్రభుత్వంలో మంత్రిగా కూడా వ్యవహరించారు. డిప్యూటీ సీఎం గా పదోన్నతి పొందారు.

**కీలకమైన వైద్య ఆరోగ్యశాఖ..**

జగన్మోహన్ రెడ్డి ఆళ్ల నానికి ఎంతగానో ప్రాధాన్యం ఇచ్చారు. ఏకంగా వైద్య ఆరోగ్యశాఖను కట్టబెట్టారు. ఆయన మంత్రిగా ఉన్న సమయంలోనే కరోనా విజృంభించింది. ఆ సంక్షోభ సమయంలో వైద్య ఆరోగ్యశాఖను ముందుండి నడిపించారు. చురుకైన పాత్ర పోషించారు. ఏలూరులో వింత వ్యాధి ప్రబలినప్పుడు స్వయంగా రంగంలోకి దిగారు. అయితే మొన్నటి ఎన్నికల్లో ఏలూరు నుంచి ఐదోసారి పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటూ వచ్చారు. తరువాత టిడిపి గూటికి చేరారు. కానీ విశాఖ నగరానికి పరిమితమయ్యారు. ఇంతలోనే గుండెపోటుతో మృతి చెందారు. దీంతో తీవ్ర విషాదం అలుముకుంది.

# మూసీ పునరుజ్జీవనంలో
# అగా ఖాన్ ఫౌండేషన్ సహకారం కోరుతున్నాం



పునరుద్ధరించుకున్నామని చెప్పారు. హైదరాబాద్‌లోని కుతుబ్ షాహీ సమాధులను కూడా అగా ఖాన్ ఫౌండేషన్ పునరుద్ధరిం చిందని గుర్తుచేశారు. నగర చారిత్రక, వారసత్వ కట్టడాలను భవిష్యత్ తరాలకు అందించేలా వాటి పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ముఖ్యమంత్రి తెలిపారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న చారిత్రక భవనాలను పరిరక్షిస్తూ నదీ పునరుజ్జీవన కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణలో అగా ఖాన్ ఫౌండేషన్ సహకారాన్ని కోరుతున్నామని తెలిపారు. హైదరాబాద్ చరిత్ర, సంస్కృతికి ప్రతీకలుగా నిలిచిన ఈ భవనాలను భవిష్యత్ తరాలకు వారసత్వ సంపదగా అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో నూతన భవనాన్ని నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి చెప్పారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని చారిత్రక వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. భవనం చారిత్రక ప్రాధాన్యాన్ని కాపాడటంతో పాటు మూసీ పరివాహక ప్రాంత అభివృద్ధిలో భాగంగా దీనిని మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మూసీ నదిని నగర ఆర్థిక, పర్యాటక అభివృద్ధికి అనుసంధానిస్తూ నైట్ ఎకానమీకి అనుగుణంగా తీర్చిదిద్దే ఆలోచనలో ఉన్నామని వెల్లడించారు. ఇదే సమావేశంలో తెలంగాణలో నిర్వహించనున్న గ్లోబల్ సమ్మిట్‌కు ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్--ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ఆహ్వానించారు. డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా 100కు పైగా దేశాల ప్రతినిధులు ఈ సమ్మిట్‌కు హాజరుకానున్నారని చెప్పారు. తెలంగాణలో పెట్టుబడులు, పరిశ్రమలు, సాంకేతికత, భవిష్యత్ నగరాల అభివృద్ధికి సంబంధించిన అంశాలపై ఈ సదస్సు కీలక వేదికగా నిలవనుందని వివరించారు. 2047 నాటికి దేశ స్థూల దేశీయోత్పత్తిలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇందుకోసం పారిశ్రామిక, సాంకేతిక, మౌలిక వసతుల రంగాల్లో వేగంగా అభివృద్ధి సాధించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామని చెప్పారు. తెలంగాణను పెట్టుబడులకు అనుకూలమైన రాష్ట్రంగా తీర్చిదిద్దడంతో పాటు భవిష్యత్ అవసరాలకు సరిపోయే నగరాలను నిర్మించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఫ్యూచర్ సిటీని సుమారు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ ఫ్యూచర్ సిటీని నెట్--జీరో నగరంగా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. విమానాశ్రయానికి సుమారు 20 నిమిషాల దూరంలో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని వివరించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో మౌలిక వసతులు, ఆధునిక రవాణా సదుపాయాలు, పచ్చదనం, సాంకేతికతను సమన్వయం చేస్తూ నగరాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఫ్యూచర్ సిటీ మాస్టర్ ప్లాన్‌ను సింగపూర్‌కు చెందిన సంస్థ రూపొందిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. నగరంలో సుమారు 15 వేల ఎకరాల్లో గ్రీన్ జోన్‌ను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. పర్యావరణ సమతుల్యతను కాపాడుతూ పరిశ్రమలు, సాంకేతిక సంస్థలు, నివాస ప్రాంతాలు, వాణిజ్య కార్యకలాపాలకు అనువైన సమగ్ర నగరంగా ఫ్యూచర్ సిటీని తీర్చిదిద్దనున్నామని వివరించారు. ఇప్పటికే అమెజాన్ వంటి సంస్థలు ఫ్యూచర్ సిటీలో తమ కార్యకలాపాలను ప్రారంభించాయని తెలిపారు.

ఒకవైపు హైదరాబాద్ చారిత్రక వారసత్వాన్ని పరిరక్షిస్తూ మరోవైపు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా నగరాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. మూసీ పునరుజ్జీవనం, వారసత్వ కట్టడాల పరిరక్షణ, ఫ్యూచర్ సిటీ నిర్మాణం వంటి కార్యక్రమాలను సమన్వయంతో ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. ఈ కార్యక్రమాల్లో అంతర్జాతీయ సంస్థలు, నిపుణుల సహకారాన్ని వినియోగించుకోవడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. హైదరాబాద్ చారిత్రక వారసత్వం, మూసీ నది, ఆధునిక నగరాభివృద్ధి.. ఈ మూడు అంశాలను సమన్వయం చేస్తూ ప్రపంచస్థాయి నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని రేవంత్‌రెడ్డి వివరించారు. వారసత్వాన్ని కాపాడుతూ అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడం, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ ఆర్థిక అవకాశాలను పెంచడం, అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా తెలంగాణను భవిష్యత్ రాష్ట్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని పేర్కొన్నారు.

# యూపీఐపై ఇక చార్జీల మోత



స్పష్టం చేసింది. ఎండీఆర్ మొత్తంలో కొంత భాగాన్ని యూపీఐ సేవలు అందిస్తున్న బ్యాంకులు, చెల్లింపు సంస్థలకు చెల్లించనున్నారు. మిగిలిన మొత్తాన్ని మౌలిక వసతులు, నూతన ఆవిష్కరణలు, సైబర్ భద్రత, వినియోగదారుల సేవల అభివృద్ధికి వినియోగించనున్నట్లు ఎన్‌పీసీఐ తెలిపింది. టైర్--3 పట్టణాలు, ఈశాన్య రాష్ట్రాలు, జమ్మూ--కాశ్మీర్, లద్దాఖ్‌లో డిజిటల్ చెల్లింపుల మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు ప్రత్యేక నిధిని ఏర్పాటు చేయనుంది.

**వినియోగదారులకు నేరుగా చార్జీ లేదు**

యూపీఐ ద్వారా చెల్లింపులు చేసే వినియోగదారుల నుంచి ఎలాంటి ఎండీఆర్ వసూలు చేయరాదని కేంద్ర ఆర్థిక శాఖ స్పష్టం చేసింది. ఈ రుసుమును వ్యాపారులే భరించాల్సి ఉంటుందని పేర్కొంది. ఎండీఆర్ భారాన్ని వ్యాపారులు వినియోగదారులపై మోపకుండా చూడాలని బ్యాంకులను ఆదేశించింది. యూపీఐ యాప్‌ల ద్వారా ప్లాట్‌ఫాం ఫీజులు లేదా దాచిన చార్జీలు వసూలు చేయడాన్ని కూడా నిషేధించింది.

**కీలక రంగాలకు రూ.5**

రైల్వే టికెట్ల బుకింగ్, టెలికం రీచార్జీలు, బీమా ప్రీమియం, పెట్రోల్ బంకుల్లో ఇంధనం వంటి సేవలకు రూ.2 వేలకుపైగా యూపీఐ చెల్లింపులు చేస్తే ఒక్కో లావాదేవీకి రూ.5 ఎండీఆర్ వర్తించనుంది. విద్యుత్, నీరు, పైప్డ్ గ్యాస్ బిల్లులతోపాటు రూ.2 వేలకుపైగా స్కూలు, విశ్వవిద్యాలయ ఫీజుల చెల్లింపులపైనా ఇదే రుసుము ఉంటుంది. రూ.2 వేలలోపు బిల్లులు, ఫీజులకు మాత్రం ఎలాంటి చార్జీ ఉండదు. మ్యూచువల్ ఫండ్లు, సెక్యూరిటీల చెల్లింపులు, స్టాక్‌బ్రోకర్లు, డీలర్ల ద్వారా జరిగే చెల్లింపులపై 0.02 శాతం ఎండీఆర్ వర్తిస్తుంది. యుటిలిటీ బిల్లులు, ఓటీటీ చందాలు, పునరావృత పెట్టుబడులు, యూపీఐ మ్యాండేట్‌లు, ఆటోపే విధానాలకు ఎండీఆర్ వర్తించదని కేంద్ర ఆర్థిక శాఖ తెలిపింది. వ్యక్తిగత ఖాతా నుంచి వ్యాపారి ఖాతాకు నేరుగా జరిగే చెల్లింపులకే ప్రధానంగా కొత్త రుసుము వర్తించనుంది.

**ఏటా రూ.16 వేల కోట్ల రాబడి అంచనా**

యూపీఐ ఎండీఆర్ ద్వారా పేమెంట్స్ పరిశ్రమకు ఏటా సుమారు రూ.16 వేల కోట్ల ఆదాయం వస్తుందని అంచనా. 2021లో కోవిడ్ సమయంలో డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ఎండీఆర్‌ను తొలగించిన కేంద్రం.. బ్యాంకులు, చెల్లింపు సేవల సంస్థలకు అయ్యే వ్యయాన్ని బడ్జెట్ కేటాయింపుల ద్వారా భరిస్తూ వచ్చింది. అయితే యూపీఐ సేవల నిర్వహణ, సర్వర్ బ్యాండ్‌విడ్త్, బ్యాంకుల సాంకేతిక సహాయానికి అయ్యే వ్యయం ఏటా సుమారు రూ.20 వేల కోట్లకు చేరడంతో కొత్త విధానం తీసుకొచ్చినట్లు పేర్కొంది. ఆగస్టులో దేశవ్యాప్తంగా రూ.29,82,356 కోట్ల విలువైన యూపీఐ లావాదేవీలు జరిగాయి. లావాదేవీల సంఖ్య 2,451 కోట్లను దాటింది. మొత్తం లావాదేవీల్లో 63 శాతం వ్యాపారులకు చేసిన చెల్లింపులే. వ్యాపారులకు చేసిన చెల్లింపుల్లో రూ.2 వేలకుపైగా ఉన్న లావాదేవీలు విలువ పరంగా 67 శాతంగా నమోదయ్యాయి. రూ.2 వేలకుపైగా ఉన్న లావాదేవీలు సంఖ్య పరంగా కేవలం 4 శాతమే అయినప్పటికీ.. వాటి విలువ 67 శాతంగా ఉంది. దీంతో ఎలక్ట్రానిక్స్, దుస్తులు, బంగారు ఆభరణాలు, విమాన--రైలు టికెట్లు, హోటల్ బిల్లుల వంటి పెద్ద చెల్లింపులపై కొత్త రుసుము ప్రభావం పడనుంది. నెలవారీ వ్యాపార టర్నోవర్ రూ.1 లక్షలోపు ఉన్న చిన్న దుకాణదారులకు ఈ రుసుము నుంచి మినహాయింపు ఇచ్చారు. వ్యాపారులు ఎండీఆర్ భారాన్ని వినియోగదారులపైకి మళ్లించే అవకాశం ఉందన్న చర్చ కూడా ఉంది. దీనివల్ల పెద్ద మొత్తాల చెల్లింపుల్లో యూపీఐ వినియోగంపై ప్రభావం పడొచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. వ్యక్తుల మధ్య జరిగే యూపీఐ లావాదేవీల విలువలో రూ.2 వేలకుపైగా బదిలీల వాటా 85 శాతంగా ఉన్నప్పటికీ.. పర్సన్--టు--పర్సన్ లావాదేవీలకు కొత్త ఎండీఆర్ వర్తించదు.

## హైదరాబాద్‌లో విషాద ఘటన..
## హాస్టల్ భవనంపై నుంచి దూకి టెక్కీ ఆత్మహత్య

హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనలో 23 ఏళ్ల యువకుడు తాను నివసిస్తున్న హాస్టల్ భవనం పైనుంచి దూకి ప్రాణాలు తీసుకున్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, శ్రీకాకుళం జిల్లా పాతపట్నంకు చెందిన యశ్వంత్ (23) గచ్చిబౌలిలోని ఒక సాఫ్ట్‌వేర్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నాడు. వృత్తిరీత్యా పది రోజుల క్రితమే అతడు మాదాపూర్‌లోని ఒక కో-లివింగ్ హాస్టల్‌లో చేరాడు. మంగళవారం తనకు ఆరోగ్యం బాగాలేదని యశ్వంత్ హాస్టల్ సిబ్బందికి తెలిపినట్లు సమాచారం. ఆ తర్వాత కొద్దిసేపటికే అతడు భవనం పైకి వెళ్లి అక్కడ నుంచి కిందకు దూకేశాడు. ఈ ఘటనలో తీవ్ర గాయాలపాలైన యశ్వంత్ అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న మాదాపూర్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, యశ్వంత్ ఆత్మహత్యకు దారితీసిన కారణాలపై దర్యాప్తు చేపట్టారు. మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు.

## శంషాబాద్‌లో
## ట్రావెల్స్ బస్సు బీభత్సం.. ఒకరి మృతి

హైదరాబాద్ నగర శివారు శంషాబాద్‌లో సోమవారం ఉదయం ఓ ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బీభత్సం సృష్టించింది. అదుపుతప్పిన బస్సు వేగంగా ఓ హోటల్‌లోకి దూసుకెళ్లడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా, 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళన నెలకొంది. వివరాల్లోకి వెళ్తే.. కిషన్‌గూడలోని సెవెన్‌హిల్స్ ప్రైవేటు ట్రావెల్స్ సంస్థకు చెందిన ఓ బస్సు, ఎదురుగా వస్తున్న కంటైనర్‌ను తప్పించే ప్రయత్నం చేసింది. ఈ క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో బస్సు రోడ్డు పక్కనే ఉన్న బాలాజీ భవన్ హోటల్‌లోకి దూసుకెళ్లింది. ఆ సమయంలో హోటల్‌లో టీ తాగుతున్న వ్యక్తిని బస్సు ఢీకొట్టడంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని కరీంనగర్ వాసి అజ్మల్‌గా పోలీసులు గుర్తించారు. ఈ ప్రమాదంలో గాయపడిన 50 మందికి పైగా క్షతగాత్రులను సమీపంలోని ఆసుపత్రులకు తరలించారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రమాద తీవ్రతకు హోటల్ ముందు పార్క్ చేసి ఉన్న మూడు కార్లు కూడా పూర్తిగా ధ్వంసమయ్యాయి. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## ధ్వజారోహణంతో మొదలైన శ్రీవారి బ్రహ్మోత్సవాలు..

సమర్పించారు. ఈ రెండు ప్రధాన ఘట్టాలతో తిరుమల గిరులు గోవింద నామస్మరణతో మార్మోగాయి. బ్రహ్మోత్సవాల ప్రారంభ సూచికగా, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామి వారి సమక్షంలో పండితుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ అర్చకస్వాములు బంగారు ధ్వజస్తంభంపై గరుడ పటాన్ని ఎగురవేశారు. ఈ ధ్వజారోహణం ద్వారా సకల దేవతలను, అష్టదిక్పాలకులను, సకల జీవరాశులను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం సంప్రదాయం. ఈ కార్యక్రమంతో తొమ్మిది రోజుల ఉత్సవాలకు వైభవంగా తెరలేచింది. మరోవైపు, ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్ర ప్రభుత్వం తరఫున శ్రీవారికి పట్టువస్త్రాలు సమర్పించే సంప్రదాయాన్ని పాటించారు. సాయంత్రం రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న ఆయనకు టీడీపీ నేతలు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆయన కుటుంబ సమేతంగా తిరుమలకు చేరుకున్నారు. సీఎం వెంట ఆయన అర్ధాంగి నారా భువనేశ్వరి, కుమారుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, కోడలు నారా బ్రహ్మణి ఉన్నారు. సంప్రదాయ వస్త్రధారణలో ఆలయానికి చేరుకున్న ముఖ్యమంత్రి, ముందుగా బేడి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఆ తర్వాత పట్టువస్త్రాలను తలపై ఉంచుకుని, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా ఆలయంలోకి ప్రవేశించి స్వామివారికి వస్త్రాలు సమర్పించారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ముఖ్యమంత్రికి అర్చకస్వాములు వేదాశీర్వచనం పలికి, స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ పర్యటనలో చంద్రబాబు వెంట టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ఇతర నేతలు, అధికారులు ఉన్నాయి. ప్రముఖ సంగీత దర్శకుడు తమన్ కూడా ఈ సందర్భంగా ఆలయంలో కనిపించారు.

## పరస్పర సున్నితత్వం పాటించాలి

రణధీర్ జైస్వాల్ మంగళవారం మీడియాకు వివరించారు. "పరస్పర గౌరవం, పరస్పర ప్రయోజనం, పరస్పర సున్నితత్వం" అనే మూడు ప్రధాన సూత్రాల ప్రాతిపదికన ద్వైపాక్షిక సంబంధాలు ముందుకు సాగాలని ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడికి స్పష్టం చేశారని ఆయన తెలిపారు. భారత్‌కు ఉన్న కీలక ఆందోళనలను కూడా ఈ సందర్భంగా ప్రధాని ప్రస్తావించినట్లు జైస్వాల్ పేర్కొన్నారు. మరోవైపు, ఈ సమావేశంపై చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ స్పందిస్తూ, ఇరు దేశాలు పరస్పరం శత్రువులు కాదని, భాగస్వాములుగా కొనసాగాలనే ఏకాభిప్రాయానికి వచ్చాయని తెలిపారు. ఈ భేటీలో కుదిరిన అత్యంత కీలకమైన అంశం ఇదేనని ఆయన అభివర్ణించారు. సరిహద్దుల్లో శాంతి, సుస్థిరతలను కాపాడేందుకు ఇరువురు నేతలు అంగీకరించినట్లు ఆయన వెల్లడించారు. భారత్.. చైనాకు శత్రువు కాదని, ఒక భాగస్వామి అని ప్రధాని మోదీ పేర్కొన్నట్లు చైనా మీడియా కథనాలు వెల్లడించాయి. చైనాతో తమ విధానం ఏ ఇతర దేశం ప్రభావంతోనూ ముడిపడి ఉండదని మోదీ స్పష్టం చేసినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. కాగా, 2027లో బ్రిక్స్ కూటమికి చైనా అధ్యక్షత వహించనుంది.

# రాజేంద్రనగర్‌లో డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ

## లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డిజిటల్ (స్మార్ట్) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని సుమారు 1.23 లక్షల పాత రేషన్ కార్డులను ప్రభుత్వం అత్యాధునిక డిజిటల్ కార్డులుగా మార్చి లబ్ధిదారులకు అందిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రేషన్ కార్డులు లేని అర్హులైన పేదలకు కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించిందని, తద్వారా నియోజకవర్గంలో సుమారు 60 వేల మంది కొత్త సభ్యులకు రేషన్ కార్డుల్లో నమోదు అవకాశం లభించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా అందించాలనే ఉద్దేశంతో స్మార్ట్ రేషన్ కార్డులను జారీ చేస్తున్నట్లు తెలిపారు. కొత్తగా సుమారు 60 వేల మంది రేషన్ కార్డుల్లో సభ్యులుగా నమోదవడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు, పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, గండిపేట్, శంషాబాద్ రెవెన్యూ అధికారులు, ఈ కార్యక్రమంలో ఎన్. ధనంజయ, టి. ప్రేమ్ గౌడ్, సామ ఇంద్రపాల్ రెడ్డి, సరికొండ వెంకటేష్, బొల్లా వెంకటేష్ నేత, బాస శ్రీనివాస్ నేత, సోమ శ్రీనివాస్ గుప్తా, కళ్లెం లక్ష్మారెడ్డి, సుధాకర్ గౌడ్, మాధవరెడ్డి, శ్రవణ్ కుమార్, మణికొండ మాజీ కౌన్సిలర్ రామకృష్ణారెడ్డి పడమటి శ్రీధర్ రెడ్డి, కిషోర్, రాయుడు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శంషాబాద్‌లో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాల ప్రదానోత్సవం

## ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




గండిపేట(క్రైమ్ మిర్రర్): ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శంషాబాద్ మండల పరిధిలో విద్యార్థుల అభివృద్ధికి విశేష సేవలందించిన ఉపాధ్యాయులను సత్కరించే ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు--2026 ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మండల విద్యాశాఖ, మండల వనరుల కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యారంగంలో ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శాలువాలతో సత్కరించి, జ్ఞాపికలు, పురస్కారాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భావి భారత పౌరులను, సమాజాన్ని తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారాలు అందుకున్న గురువులందరికీ ప్రత్యేకంగా అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మండల స్థాయి విద్యాశాఖ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పుప్పాలగూడ పాఠశాలకు రెండు టీవీల అందజేత

## ధూళిపాల సీతారాం దంపతుల ఆర్థిక సహకారం



గండిపేట(క్రైమ్ మిర్రర్): ది సిటీజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక చైర్మన్ ధూళిపాల సీతారాం దంపతుల ఆర్థిక సహకారంతో పుప్పాలగూడ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు రెండు టెలివిజన్‌లను అందజేశారు. విద్యార్థుల విద్యాభ్యాసానికి ఉపయోగపడేలా టీవీలను పాఠశాల నిర్వాహకులకు అందించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర నివాస సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ధూళిపాల సీతారాంను స్థానికులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా సంక్షేమం, విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న సేవలను అభినందించారు. కార్యక్రమంలో ఉపేంద్రనాథ్ రెడ్డి, రాజ్‌కుమార్, గుట్టమీది నరేందర్, అందె లక్ష్మణ్‌రావు, షేక్ ఆరిఫ్, సుమనళిని, సంగం శ్రీకాంత్, జైరామ్, సుమన్, బాబురావు, శ్రీబాబు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారై టౌన్‌షిప్‌లో ఘనంగా గణేశుడి పూజలు

## - కాలనీవాసులతో కలిసి పూజలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు

గండిపేట(క్రైమ్ మిర్రర్): రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని 122వ డివిజన్ ఎన్నారై టౌన్‌షిప్ కాలనీలో గణేశ్ ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. బీజేపీ రాష్ట్ర నాయకులు అన్నపురెడ్డి స్వర్ణలత--భీమ్ అర్జున్ రెడ్డి దంపతులు కాలనీవాసులతో కలిసి ఏర్పాటు చేసిన గణేశ్ మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు చేసి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణేశుడిని దర్శించుకున్నారు. గణేశ్ ఉత్సవాలను ఐక్యత, భక్తిభావంతో నిర్వహిస్తున్న కాలనీవాసులను ఈ సందర్భంగా నాయకులు అభినందించారు.



# శంషాబాద్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.: యువకుడు మృతి

గండిపేట(క్రైమ్ మిర్రర్): శంషాబాద్‌లో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాదంలో 29 ఏళ్ల యువకుడు మృతి చెందగా, పలువురు గాయపడ్డారు. పలు వాహనాలు, హోటల్, పాన్‌షాప్ ధ్వంసమయ్యాయి. వివరాల ప్రకారం.. కరీంనగర్ నుంచి కుటుంబ సభ్యులతో కలిసి ఎర్టిగా టిఎస్10ఇఇ1368 కారులో రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం వైపు వెళుతుండగా, సోమవారం ఉదయం సుమారు 5.50 గంటలకు శంషాబాద్‌లోని కింగ్స్ రెస్టారెంట్ సమీపంలో టీ కోసం కారు ఆపారు. ఈ సమయంలో ఆయన కుమారుడు మహ్మద్ అజీదుద్దీన్ (29) టిఫిన్ కోసం కారు నుంచి దిగాడు. అదే సమయంలో బాచుపల్లి వైపు వెళ్తున్న సెవెన్ హిల్స్ ట్రావెల్స్ ఎపి01జెడ్4867 బస్సు అదుపుతప్పి ఎర్టిగా కారును, అజీదుద్దీన్‌ను ఢీకొట్టింది. అనంతరం అక్కడ పార్క్ చేసి ఉన్న స్విఫ్ట్ డిజైర్ ఎపి13ఎస్7142, మారుతి ఈకో టిఎస్13ఇడబ్ల్యు5228, బైక్ ఎపి07బియు9781, షైన్ బైక్ టిఎస్07ఇఎల్3493 వాహనాలను ఢీకొట్టింది. అలాగే బాలాజీ భవన్ హోటల్, పాన్‌షాప్ కూడా దెబ్బతిన్నాయి. ప్రమాదంలో అజీదుద్దీన్‌కు తీవ్రంగా గాయాలు కావడంతో సన్‌రైజ్ ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందాడు. కుటుంబ సభ్యుల్లో పలువురికి గాయాలయ్యాయి. ప్రమాదానికి ముందు బెంగళూరు వైపు వెళ్తున్న ఈచర్ కంటైనర్ ఆర్జె14జిపి3893) డివైడర్‌పై ఉన్న విద్యుత్ స్తంభాన్ని ఢీకొట్టినట్లు ప్రాథమికంగా తెలిసింది. దీంతో విద్యుత్ స్తంభం కూలి సెవెన్ హిల్స్ ట్రావెల్స్ బస్సుపై పడటంతో ఈ వరుస ప్రమాదం జరిగినట్లు ఫిర్యాదుదారు పేర్కొన్నారు. ప్రమాదంలో వాహనాలతో పాటు హోటల్, పాన్‌షాప్ ఆస్తులకు భారీగా నష్టం వాటిల్లింది. పోలీసులు ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.కరీంనగర్‌లోని సిటిజన్ కాలనీ, రాస్వీ చమన్, రోడ్ నంబర్ 1 నివాసి మహ్మద్ అజీదుద్దీన్(29) ప్రైవేట్ ఉద్యోగి ప్రమాదంలో మృతి చెందరు. కర్ణాటకలోని కోర??లార్ ప్రాంతానికి చెందిన సాదిక్ పాషా(34) తీవ్రంగా గయపదినట్లు పోలీసులు తెలిపారు.

# నార్సింగిలో కార్మికుల అడ్డాకు వసతులు కల్పించాలి



గండిపేట(క్రైమ్ మిర్రర్): నార్సింగి పాత రిజిస్ట్రేషన్ కార్యాలయం సమీపంలోని కార్మికుల అడ్డా వద్ద రోజూ 200 మందికి పైగా భవన నిర్మాణ కార్మికులు ఉపాధి కోసం ఎదురుచూస్తున్నారని సీఐటీయూ గండిపేట మండల కమిటీ తెలిపింది. ఎండ, వానలో రోడ్డుపక్కన నిలబడాల్సి వస్తోందని, మహిళా కార్మికులకు వాష్‌రూమ్, తాగునీటి సౌకర్యాలు కూడా లేవని పేర్కొంది. కార్మికుల కోసం శాశ్వత షెడ్డు, బెంచీలు, లైటింగ్, మహిళలకు ప్రత్యేక వాష్‌రూమ్‌లు, తాగునీటి సౌకర్యాలు వెంటనే కల్పించాలని సీఐటీయూ నాయకులు జీహెచ్‌ఎంసీ అధికారులను డిమాండ్ చేశారు. సమస్యను పరిష్కరించకపోతే 200 మంది కార్మికులతో ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ సందర్భంగా సీఐటీయూ గండిపేట మండల సీనియర్ నాయకులు రాజేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా సీఐటీయూ నాయకులు పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్ర నివాస సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా ధూళిపాల సీతారాంకు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా అభినందనలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): తెలంగాణ రాష్ట్ర నివాస సంక్షేమ సంఘాల సమాఖ్య అధ్యక్షుడిగా ధూళిపాల సీతారాం బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శ్రీరాం నగర్ కాలనీ వాసులు ఘనంగా సన్మానించారు. మాల్యాద్రి నాయుడు ఆధ్వర్యంలో కాలనీ వాసులు సీతారాంను కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగా సన్మానించి, నూతన బాధ్యతల్లో విజయవంతంగా రాణించాలని ఆకాంక్షించారు. రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ల సమస్యల పరిష్కారానికి, కాలనీ వాసుల సంక్షేమానికి సీతారాం నాయకత్వంలో మరింత మెరుగైన సేవలు అందాలని శ్రీరాం నగర్ కాలనీ వాసులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పాల్గొని ధూళిపాల సీతారాంకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు.



# మైలార్‌దేవ్‌పల్లిలో ఘనంగా వినాయక ప్రతిష్ఠాపన పూజలు

## భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీజేపీ కార్యాలయంలో గణనాథుడి ప్రతిష్ఠాపన పూజా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే తోకల శ్రీనివాస్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల మధ్య పండితులు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వచనాలు అందించారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. డివిజన్‌లోని సీనియర్ నాయకులు, కార్యకర్తలతో కలిసి భక్తిశ్రద్ధలతో గణనాథుడి పూజలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ మరోసారి వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్, బుచ్చిరెడ్డి, డివిజన్ మాజీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, సంతు గౌడ్, ఎన్ను శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, తలారి చిన్న, బబ్లూ, వెంకటరమణ, ఎన్ను శంకర్ రెడ్డి, నరసింహ రెడ్డి, సి. హెచ్. రఘునాథ్, భాగ్యలక్ష్మి, రామారావు, ఆదిముల శేఖర్, అడికే శివ, రమేష్ రెడ్డి, సచిన్, సురేష్, రాంబాబు, రాజ్ స్వామి, కిరణ్, శశిధర్ రెడ్డి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సిద్ధాంతి రైల్వే గేట్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## డీసీఎం ఢీకొని మహిళ మృతి..

## భర్త, 11 ఏళ్ల కుమార్తెకు గాయాలు



గండిపేట(క్రైమ్ మిర్రర్): సిద్ధాంతి రైల్వే గేట్ సమీపంలోని ఎన్హెచ్-44పై సోమవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వెనుక నుంచి వేగంగా వచ్చిన ఈచర్ డీసీఎం ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో ఓ మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, ఆమె భర్త, 11 ఏళ్ల కుమార్తెకు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల ప్రకారం.. ఆరాంఘర్ నుంచి షాద్‌నగర్ వైపు శ్యామ్ సుందర్ తన భార్య బి. సోనీ, 11 ఏళ్ల కుమార్తె కటం శాన్వితో కలిసి యూనికార్న్ బైక్ టిజి31ఎ4095పై వెళ్తున్నారు. సిద్ధాంతి రైల్వే గేట్ ఎదురుగా వెళ్తుండగా వెనుక నుంచి వేగంగా వచ్చిన ఈచర్ డీసీఎం కెఎ36సి1249 నిర్లక్ష్యంగా బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాద తీవ్రతకు బైక్‌పై వెనుక కూర్చున్న సోనీ రోడ్డుపై పడిపోగా, డీసీఎం ఆమెపై నుంచి వెళ్లింది. తీవ్ర గాయాలతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. శ్యామ్ సుందర్, ఆయన కుమార్తె కూడా బైక్ నుంచి కిందపడటంతో గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి డీసీఎంను నిలిపివేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డీసీఎం డ్రైవర్‌గా కర్ణాటక రాష్ట్రం రాయచూర్ జిల్లా సిందనూరు తాలూకాకు చెందిన బసవరాజ్‌ను గుర్తించారు. కేసు నామోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు,

# సంగారెడ్డిలో జగ్గారెడ్డి కుటుంబ సందడి..



ఘనంగా గణనాథుడికి పూజలు



## పలు వినాయక మండపాల్లో భక్తులతో కలిసి జగ్గారెడ్డి తొలి పూజలు

### రామ్ మందిర్ నుంచి ఐబీ చౌరస్తా వరకు..కుటుంబ సభ్యుల ప్రత్యేక పూజలు

సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15: వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో పట్టణంలోని పలు వినాయక మండపాల్లో నిర్వహించిన తొలి రోజు పూజా కార్యక్రమాల్లో ఆయన కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. రామ్‌నగర్‌లోని రామ్ మందిర్ వద్ద జగ్గారెడ్డి భజన చేస్తూ భక్తులతో కలిసి ఊరేగింపులో పాల్గొన్నారు. అనంతరం బ్రాహ్మణవాడ నుంచి మట్టి గణపతి విగ్రహాన్ని తీసుకొచ్చి మండపంలో ప్రతిష్ఠించారు.గంజిమైదాన్‌లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో జగ్గారెడ్డి కుమార్తె జయారెడ్డి, అల్లుడు గుణ చైతన్యరెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామ్ మందిర్ యువసేన ఆధ్వర్యంలోని మండపంలోనూ కుటుంబ సభ్యులు పూజల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహం వద్ద చైతన్య యువజన సంఘం ఆధ్వర్యంలో, ఐబీ చౌరస్తాలో కాంగ్రెస్ నాయకుడు కూన సంతోష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాల్లోనూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. బైపాస్ రోడ్డులోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద భరత్ సాయి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో భరత్ సాయి రెడ్డి, ఆయన కాబోయే సతీమణి పాలక్ పటేల్ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో జయారెడ్డి, గుణ చైతన్యరెడ్డి దంపతులు, భరత్ సాయి రెడ్డి--పాలక్ పటేల్, నిర్మలా జగ్గారెడ్డి తదితర కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి సంగారెడ్డి ప్రజలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.




# ఘనంగా విక్టరీ విత్ యాష్ జన్మదిన వేడుకలు

క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో విక్టరీ విత్ యాష్ సీఈఓ యాష్ ముపారే జన్మదిన వేడుకలు విక్టరీ విత్ యాష్ ఫౌండర్స్ సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏఐ టెక్నాలజీతో రాబోయే యాప్స్ ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఏఐ టెక్నాలజీ ఇంటర్నెట్ ప్రపంచాన్ని సెట్ చేయబోతుందని అతి తొందరలో విక్టరీ విత్ యాస్ ఆన్పాసీవ్ కంపెనీ ప్రారంభం కాబోతుందని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో విక్టరీ విత్ యాష్ ఫౌండర్స్ మూడవ పాండు, వై రాములు శంకర్ గుడుగోనిపల్లి నర్సింలు, సౌర్ల వెంకట్ రాములు ఫౌండర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గణనాథుడి సేవలో బీఆర్ఎస్ అగ్రనేతలు

## రామచంద్రాపురం, భారతీనగర్‌లో ఘనంగా గణేష్ మండపాల సందర్శన

### ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాల కోసం ప్రత్యేక పూజలు





పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15: గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా రామచంద్రాపురం, భారతీనగర్ డివిజన్లలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను మాజీ ప్రొటెం చైర్మన్ భూపాల్ రెడ్డి, పటాన్‌చెరు నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆదర్శ్ రెడ్డి, రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య సందర్శించారు. ఓల్డ్ రామచంద్రాపురం, రామచంద్ర రెడ్డి నగర్ కాలనీ, అశోక్ నగర్ ప్రాంతాల్లోని మండపాల్లో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆదర్శ్ రెడ్డి భారతీనగర్ డివిజన్‌లోని ఎల్ఐజి కాలనీ, ఓల్డ్ ఎంఐజి కాలనీ, మ్యాక్ సొసైటీలో ఏర్పాటు చేసిన గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజేశ్వర్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కుమార్ గౌడ్, విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదర్శ్ రెడ్డి ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

# హైదర్‌గూడలో ఘనంగా వినాయక చవితి వేడుకలు

## జమానా స్టిక్ ఇంటర్నేషనల్ ప్లేయర్ అరుణా రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని హైదర్‌గూడలో వినాయక చవితి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమానా స్టిక్ ఇంటర్నేషనల్ ప్లేయర్ అరుణా రెడ్డి ఆధ్వర్యంలో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అరుణా రెడ్డి మాట్లాడుతూ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆరోగ్యం, శాంతి నెలకొనాలని ఆకాంక్షించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. వినాయక చవితిని ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఐక్యతతో జరుపుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పూజా కార్యక్రమానికి స్థానికులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై గణనాథుడి ఆశీస్సులు పొందారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.



# సుడా పార్కును పరిశీలించిన ఖమ్మం సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఖమ్మం రఘునాథపాలెం మండలంలో స్తంభాద్రి అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (సుడా) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సుడా పార్కును సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ వైస్ చైర్మన్ అభిషేక్ ఆగస్త్యతో కలిసి పరిశీలించారు.పార్కులో ఉన్న మౌలిక వసతులు పారిశుధ్యం నిర్వహణ సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు తదితర అంశాలను పరిశీలించిన చైర్మన్ అక్కడి సమస్యలను సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. పార్కును ప్రజలకు మరింత ఉపయోగకరంగా ఆహ్లాదకరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలను వేగవంతంగా చేపట్టాలని అధికారులకు సూచించారు. పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని ఆదేశించారు.సుడా పార్క్ అభివృద్ధికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసి పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని అన్నారు.ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు కుటుంబ సమేతంగా సందర్శించేందుకు అనువుగా పార్కు అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చైర్మన్ తెలిపారు.అనంతరం రఘునాథపాలెం సర్పంచ్ నాయకులు ఖమ్మం సుడా చైర్మన్ దుర్గాప్రసాద్ వైస్ చైర్మన్ అభిషేక్ ఆగస్త్య కు శాలువా కప్పి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖాదర్ బాబా మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు రఘునాథపాలెం మండల సర్పంచ్ ముఖ్య నాయకులు మాజీ కార్పొరేటర్ కమర్తపు



మురళీశేఖర్ గౌడ్ సేవాదళ్ అధ్యక్షులు గౌస్ సొసైటీ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం నాయకులు మదూరి సైదారావు రఘునాథపాలెం మండల్ నాయకులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా పువ్వాడ మాట... ఆదర్శనీయం

### మరెన్నో జన్మదినోత్సవాలతో మా పువ్వాడ నిండునూరేళ్లు జీవించాలని భగవంతుడికి డాక్టర్ పులిపాటి వేడుకోలు

### మాజీ ఎమ్మెల్యే పువ్వాడ నాగేశ్వర రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఆశీర్వచనాలు పొందిన తెలంగాణ డెవలప్మెంట్ ప్రోగ్రెసివ్ ఫోరం చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో :** ఆయన మాట వేదం ఆయన చూపే ఆత్మీయ శాసనం. ఆయన పలుకే యువత భవితకు ఆదర్శప్రాయం.ఆయనే మా తండ్రి సమానులు రాజకీయ దురంధరుడు. కమ్యూనిస్టు కామ్రేడ్ లకు సలహా సూచనల దిక్సూచి మమత మెడికల్ కాలేజీ చైర్మెన్ మా పువ్వాడ నాగేశ్వరరావు అని తెలంగాణ డెవలప్మెంట్ ప్రోగ్రెసివ్ ఫోరం చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ అన్నారు. ఆదివారం మాజీ ఎమ్మెల్యే మాజీ ఎమ్మెల్సీ సిపిఐ జాతీయ నేత పువ్వాడ నాగేశ్వరరావు 88వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం జిల్లా కేంద్రంలో జరిగిన వేడుకల్లో భాగంగా డాక్టర్ పులిపాటి ప్రసాద్ తండ్రి సమానులైన పువ్వాడ నాగేశ్వరరావును ప్రత్యక్షంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన అనంతరం ఆయన ఆశీర్వాదాలు పొందారు.ఈ సందర్భంగా తెలంగాణ డెవలప్మెంట్ ప్రోగ్రెసివ్ ఫోరం చైర్మన్ డాక్టర్ పులిపాటి ప్రసాద్ మాట్లాడుతూ తన బాల్య దశ నుంచి తన ఆర్థిక సామాజిక రాజకీయ తోడ్పాటులో ఒక తండ్రి వలె తనను ఆదరించారని తనకు అందించిన సహకారం మమకారాన్ని ఎప్పటికీ మరువనని ఆయన అన్నారు. సీపీఐ ఎర్రజెండాను రెపరెప లాడిశీచడంలో కీలక పాత్ర పోషిస్తున్న మా పువ్వాడ నాగేశ్వరరావు సూచనలు ఎందరికో ఆచరణాత్మక మయ్యాయని తన విషయంలో భవిష్యత్తు తరాలకు జీవితమంటే ఏంటో ఒక గురువుగా నేర్పిన నాకు తండ్రి సమానులు మా పువ్వాడ నాగేశ్వరరావునని వ్యాఖ్యానించారు. పువ్వాడ నాగేశ్వరరావు మరెన్నో జన్మదినోత్సవాలతో అనేకమంది యువతకు భావి భవితగా మార్గదర్శకులుగా పువ్వాడ సూచనలతో ఆయన నిండునూరేళ్లు జీవించాలని భగవంతుడికి వేడుకుంటున్నానని తెలిపారు.



# అత్తాపూర్‌లో రౌడీషీటర్ అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు

## నిందితుడి వద్ద నాలుగు కత్తులు, మొబైల్ ఫోన్ స్వాధీనం

**గండిపేట(క్రైమ్ మిర్రర్):** అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి, ఆమె కుమారుడిని కత్తితో బెదిరించి రూ.20 వేల డిమాండ్ చేసిన కేసులో రౌడీషీటర్ సయ్యద్ మహమ్మద్ అలియాస్ చంగో (25)ను పోలీసులు అరెస్ట్ చేశారు. రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్, అత్తాపూర్ పోలీసులు సంయుక్తంగా చేపట్టిన చర్యల్లో నిందితుడు పట్టుబడ్డాడు. పోలీసుల వివరాల ప్రకారం.. ఈ నెల 4న రాత్రి సుమారు 8 గంటల సమయంలో ఎన్టీఆర్ నగర్, హసన్‌నగర్‌కు చెందిన సయ్యద్ మహమ్మద్ అలియాస్ చంగో నూర్ జహాన్ బేగం ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించాడు. ఆమె కుమారుడు అబ్దుల్ రెహమాన్‌ను కత్తితో బెదిరించి రూ.20 వేలు ఇవ్వాలని డిమాండ్ చేసినట్లు పోలీసులు తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తానని బెదిరించడంతో పాటు, అడ్డుకునేందుకు ప్రయత్నించిన నూర్ జహాన్ బేగంను కూడా కత్తితో బెదిరించి దుర్భాషలాడినట్లు పేర్కొన్నారు. ఈ ఘటన సమయంలో అక్కడికి చేరుకున్న ప్రత్యక్ష సాక్షులు నిందితుడిని పట్టుకునేందుకు ప్రయత్నించగా అతను అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బాధితురాలు ఈ నెల 13న అత్తాపూర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేశారు. కేసు నమోదైన సుమారు 12 గంటల్లోనే అత్తాపూర్ పోలీసులు, రాజేంద్రనగర్ జోన్ టాస్క్‌ఫోర్స్ సంయుక్తంగా నిందితుడిని అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి నాలుగు కత్తులు, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం నిందితుడిని కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. సయ్యద్ మహమ్మద్ అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నాడని, గతంలోనూ ఆస్తి సంబంధిత, దాడి, ఎన్‌డీపీఎస్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. కేసు దర్యాప్తును అత్తాపూర్ ఎస్‌హెచ్‌ఓ ఎ. సీతయ్య పర్యవేక్షణలో ఎస్ఐ నిరంజన్ మహమ్మద్ హుస్సేన్ కొనసాగిస్తున్నారు.



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
బుధవారం 16-9-2026


# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి:కలెక్టర్ అంకిత్

భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి... ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి.

యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.విధుల్లో నిర్లక్ష్యంపై ఆర్ఐ, ఎంపీడీవోపై చర్యలకు ఆదేశాలు.



**భద్రాద్రి కొత్తగూడెం సెప్టెంబర్ 15:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు, పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూముల విస్తీర్ణం, ఎంజాయర్ల వివరాలు, పాత రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు, మ్యాప్‌లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు.సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా, వారి సంఖ్య, భూ వివరాలు, పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి, రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు. అయితే ఆర్ఐ సరైన వివరాలను, ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు, సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు, సరిహద్దుల వివరాలను అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు.

దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా, 3 గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని, లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య, వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు . ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలకు న్యాయం చేయండి

### దీక్షను విరమింప చేసిన తహసిల్దార్ ఆంజనేయులు

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** నాంపల్లి మండలంలోని సుంకిశాల గ్రామంలో 4 రోజులుగా కొనసాగుతున్న, పాత ఊరు ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని గ్రామస్తులు చేస్తున్న నిరసన దీక్షకు, మంగళ వారం నాంపల్లి ఎమ్మార్వో తహసిల్దార్ ఆంజనేయులు సంఘటన స్థలానికి చేరుకొని గ్రామ ప్రజలతో చర్చించి ఇండ్ల స్థలాలను పరిశీలించారు, ఇట్టి విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి, మీకు న్యాయం చేపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది, తమకు శుక్రవారం వరకు సమయం ఇవ్వాలని, నాపై నమ్మకం ఉంచి దీక్ష విరమింపజేయాలని కోరారు, ఎమ్మార్వో హామీతో దీక్ష ను విరమింపజేసిన గ్రామస్తులు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాషిపాక రాములు, వార్డు సభ్యులు కలకొండ లక్ష్మయ్య, బుడిగపాక ధనమ్మ, వాడపల్లి లావణ్య, నేరేడుగోమ్ము సత్యనారాయణ, కాటిక ఇదెమ్మ, ఎడమ మల్లేష్, ఆంజనేయులు, దేవేందర్, హరీష్, కిరణ్, రమేష్, ఎర్రయ్య, లింగయ్య, పాల్గొన్నారు.

క్రైమ్ మిర్రర్ తెలుగు వెబ్‌సైట్‌కు
కంటెంట్ రైటర్లు కావలెను
సీనియర్లకు మాత్రమే ప్రాధాన్యం



తెలుగులో న్యూస్, ఇన్వెస్టిగేటివ్ రిపోర్టింగ్, సోషల్ అప్‌డేట్స్ మరియు ఫీచర్ రైటింగ్‌లో ఆసక్తి ఉన్న వారికి మంచి అవకాశం.
క్రైమ్ మిర్రర్ తెలుగు డిజిటల్ మీడియా టీమ్ విస్తరణలో భాగంగా అనుభవజ్ఞులైన కంటెంట్ రైటర్లు (సీనియర్ జర్నలిస్టులు, సబ్ ఎడిటర్లు) అవసరం.
తెలుగు భాషపై పట్టు, వార్తా రచనా నైపుణ్యం ఉండాలి. రాజకీయ, క్రైమ్, సోషల్ ఇష్యూస్, ఫీల్డ్ రిపోర్టింగ్‌పై అనుభవం ఉంటే ప్రాధాన్యం.
న్యూస్ వెబ్‌సైట్, ప్రింట్, డిజిటల్ జర్నలిజంలో కనీసం 1 సంవత్సరాల అనుభవం తప్పనిసరి.
స్వతంత్రంగా వార్తలు సిద్ధం చేయగలగాలి, ఫ్యాక్ట్ చెక్ అవగాహన ఉండాలి.
సీనియర్ కంటెంట్ రైటర్స్, సబ్ ఎడిటర్ (డెస్క్ న్యూస్ ఎడిటింగ్), ఫీల్డ్ రిపోర్టర్, ప్రాంతీయ కవరేజ్ కోసం.
సీనియర్ జర్నలిస్టులు, డెస్క్ అనుభవం ఉన్నవారికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వబడుతుంది.
ఫ్రీలాన్స్ లేదా పార్ట్‌టైమ్ ఆధారంగా కూడా అవకాశాలు అందుబాటులో ఉన్నాయి.
9393929595

## బంజారా అర్చక సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా నేనావత్ బావోజి కిషన్ నాయక్...

దేవాదాయ శాఖ సలహాదారులు స్తపతి ఎన్ వల్లి నాయగం, రాష్ట్ర అధ్యక్షులు జయరాం గురుస్వామి.. చేతుల మీదుగా నియామక పత్రం అందజేత...



**దేవరకొండ టౌన్ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్ ప్రతినిధి:** ప్రభుత్వ దేవదాయ ధర్మాదాయ శాఖ సలహాదారులు స్థపతి యన్ వల్లి నాయగమ్, బంజారా అర్చక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయరాం గురు స్వామి చేతుల మీదుగాబంజారా అర్చక సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకున్న నేనావత్ కిషన్ బావోజీఉమ్మడి నల్గొండ జిల్లా బంజారా అర్చక సంఘం అధ్యక్షులుగా నియామక పత్రాన్ని అందుకొని ప్రమాణ స్వీకారం చేసిన నేనావత్ కిషన్ బావోజీఉమ్మడి నల్గొండ జిల్లా (భువనగిరి,యాదాద్రి,సూర్యపేట నల్లగొండ ) బంజారా అర్చక సంఘం జిల్లా అధ్యక్షులు గా నియామక పత్రాన్ని అందుకొని రాష్ట్ర కార్యాలయం నందు ప్రమాణస్వీకారం చేశారు అనంతరం జిల్లా అధ్యక్షులునేనావత్ కిషన్ బావోజీ మాట్లాడుతూ... తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్షులుగా బాధ్యతను, సమాఖ్య ఆశయాలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్లి బంజారా అర్చక సంఘం తెలంగాణ బాధ్యులుగా క్రమశిక్షణ కట్టుబడి బంజర అర్చక సంఘం తెలంగాణ సంస్థకు గౌరవంగా పనిచేస్తానని బంజారా బావజీలు సాదు సంతులు మహారాజులు అందర్నీ కలుపుకొని సహకరిస్తానని వారు చెప్పడం జరిగింది. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు జయరాం గురు స్వామి మరియు ఉమ్మడి నల్గొండ జిల్లా డిఎస్ఎస్ బంజారా బావజీలు అందరికీ పేరుపేరున హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు..

## మట్టి తవ్వకాలకు అనుమతులు ఇవ్వొద్దు.

### ఉప తహసిల్దార్ కు గ్రామస్తుల వినతి



**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** మండల పరిధిలోని పుట్టోనిగూడ గ్రామపంచాయతీ సంగెం రెవెన్యూ శివారులోని ప్రభుత్వ భూమి నుంచి మట్టితవ్వకాలకు ఎలాంటి అనుమతులు ఇవ్వద్దని గ్రామస్తులు ఉప తహసిల్దార్ గీత కు మంగళవారం వినతి పత్రాన్ని అందజేశారు. సర్వే నంబర్ 206లో 8.20 ఎకరాల గుంటల విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ భూమిలో నుంచి ఎలాంటి అనుమతులు ఇవ్వకూడదని,ఇదే సర్వే నంబర్‌లో ప్రకృతి వనం ఏర్పాటు చేసినట్లు గ్రామస్థులు తమ వినతిలో పేర్కొన్నారు.ప్రభుత్వ భూమిలో మట్టి తవ్వకాలు, తరలింపుపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, వాస్తవ పరిస్థితులను నిర్ధారించాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.అలాగే ఈ భూమికి సంబంధించి ఎలాంటి అనుమతులు జారీ చేయకుండా, ప్రభుత్వ భూమిని పరిరక్షించాలని ఉప తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ,ఎల్ హెచ్ పిఎస్ నాయకులు జరుపుల రాజు నాయక్, గ్రామస్తులు జంగా శేఖర్, పట్నం కుమార్,రాజు యాదవ్,పట్నం రాజు, కాసారం శ్రీశైలం,ప్రభాకర్ యాదవ్,అంజి యాదవ్,శివానంద్ పాల్గొన్నారు.





## ఇంజనీర్లకు విశ్వేశ్వరయ్య ఆదర్శం

### మందమర్రి ఏరియాలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు

### సింగరేణి అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర కీలకం: జీఎం

**మందమర్రి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్):** భారతరత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని ఇంజనీర్స్ డే వేడుకలను మందమర్రి ఏరియాలోని ఎల్లందు క్లబ్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జీఎంతో పాటు అధికారులు, ఇంజనీర్లు విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ దేశానికి, ముఖ్యంగా నీటిపారుదల, ఇంజనీరింగ్ రంగాలకు విశ్వేశ్వరయ్య అందించిన సేవలు చిరస్మరణీయమన్నారు. ఆయన పాటించిన క్రమశిక్షణ, నిబద్ధత, పనితీరు ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ అభివృద్ధిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని భద్రతకు ప్రాధాన్యమిస్తూ బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని సూచించారు.అనంతరం వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన ఇంజనీర్లు, అధికారులను జీఎం ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మందమర్రి ఏరియా ఇంజనీర్ ఈఅండ్ఎం, ఏజీఎం బాలాజీ భగవతి, ఏరియా ఏజెంట్లు, ప్రాజెక్టు అధికారులు, ఏజీఎంలు, డీజీఎంలు, మేనేజర్లు, ఏరియా ఇంజనీర్లు, డీవైపీఎంవో పీవోలు, సీనియర్ పీవోలు తదితరులు పాల్గొన్నారు.

## కోదాడకు బుల్లెట్ రైలు మార్గం వేస్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుంది: అఖిలపక్ష నాయకులు



**కోదాడ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్ :** బుల్లెట్ టు రైలు మార్గం కోదాడ మీదిగా వెళ్లినట్లయితే కోదాడ పట్టణం పరిసర ప్రాంతాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతాయని బుల్లెట్ రైలు సాధన సమితి నాయకులు తెలిపారు. మంగళవారం పట్టణంలోని పబ్లిక్ క్లబ్ లో కనగాల నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన బుల్లెట్ రైలు సాధన సమితి సమావేశంలో నాయకులు మాట్లాడుతూ ముందుగా అఖిలపక్ష నాయకులతో రైలు సాధన సమితి కమిటీని ఏర్పాటు చేయాలని దీనివలన కార్యచరణ రూపొందించుకోవడానికి మార్గం సులభతరం అవుతుందని తెలిపారు . అలాగే ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో సాధన సమితి కమిటీ ఇచ్చిన పిలుపును అందుకొని ప్రతి కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. ముఖ్యంగా కోదాడ ప్రాంత ప్రజల దీర్ఘకాలిక అభివృద్ధి రవాణా సౌకర్యాలు, ఉపాధి అవకాశాలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్ -- సూర్యాపేట -- కోదాడ -- విజయవాడ -- చెన్నై మార్గంలో బుల్లెట్ ట్రైన్‌ను కొనసాగించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తిలు చేయాలని కమిటీ నిర్ణయించింది. ఈ ప్రాంతం ద్వారా బుల్లెట్ ట్రైన్ అనుసంధానం జరిగితే కోదాడతో పాటు సూర్యాపేట జిల్లా ప్రజలకు విద్య, వైద్యం, ఉద్యోగాలు, వ్యాపారం, పరిశ్రమలు మరియు పెట్టుబడుల పరంగా ఎంతో ప్రయోజనం తో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు .బుల్లెట్ రైలు మార్గం వచ్చినట్లయితే హైదరాబాద్--కోదాడ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గి, భవిష్యత్‌లో కోదాడను ఒక ముఖ్యమైన రవాణా కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుంది. పార్టీలకు అతీతంగా ఉద్యమాలు నిర్వహించాలని ఐక్యమత్యంతో ఉద్యమాలు నిర్వహించి కోదాడకి బుల్లెట్ రైలు మార్గాన్ని సాధించుకోవచ్చని వక్తలు అభిప్రాయాలను వెల్లడించారు కనగాల నారాయణరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఓరుగంటి ప్రభాకర్ రావు పైడిమర్రి వెంకటనారాయణ ఇమ్మడి రమేష్ నూనె సులోచన, పాలూరి సత్యనారాయణ బొలిశెట్టి కృష్ణయ్య, జూలకంటి శ్రీనివాసరావు, కర్రి సుబ్బారావు, చింతబాబుమాదిగ,పసుపులేటి రామారావుపగిడిరామారావు, అంబడికర్ర శ్రీనివాసరావు కట్టా సతీష్,భూమాశ్రీనివాసరావు,, చిలుకూరు శ్రీనివాసరావు, రాకేష్ రెడ్డి, సైదా నాయక్, వెంకటరెడ్డి, శ్రీహరి, వాణిజ్య వ్యాపార సంఘాలు ప్రతినిధులు కుల సంఘాలు ప్రతినిధులు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కర పనులకు శ్రీకారం






## రూ.70 కోట్లతో చెన్నూరు అభివృద్ధి పనులు: మంత్రి వివేక్

## రూ.8 కోట్లతో పుష్కర ఘాట్ల నిర్మాణం

## రూ.1,000 కోట్లతో ఆలయాల అభివృద్ధి

**మంచిర్యాల సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** ఖ2027 జులైలో జరగనున్న గోదావరి పుష్కరాలను దృష్టిలో ఉంచుకుని చెన్నూరులో రూ.70 కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు రాష్ట్ర కార్మిక, మైనింగ్ శాఖల మంత్రి జి.వివేక్ వెంకటస్వామి తెలిపారు. పుష్కర ఘాట్ల నిర్మాణ పనులతో పాటు పట్టణంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పుష్కర ఘాట్ నిర్మాణ పనులకు, మున్సిపాలిటీలోని 3వ వార్డులో గౌడ సంఘం కమ్యూనిటీ భవన నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఇరిగేషన్ శాఖ ఆధ్వర్యంలో రూ.8 కోట్ల అంచనా వ్యయంతో పుష్కర ఘాట్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. పుష్కరాలకు లక్ష మందికి పైగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు.

**రోడ్ల విస్తరణ.. వ్యాపారులకు పరిహారం**

గోదావరి రహదారితో పాటు పట్టణంలో రూ.5.50 కోట్లతో రోడ్ల విస్తరణ పనులు కొనసాగుతున్నాయని మంత్రి తెలిపారు. రోడ్ల విస్తరణలో భాగంగా దుకాణాలు కోల్పోతున్న చిరు వ్యాపారులకు ప్రత్యామ్నాయంగా కొత్త దుకాణాలు కేటాయించడంతో పాటు నిబంధనల మేరకు పరిహారం అందిస్తామన్నారు.

**పర్యాటక ప్రాంతాలుగా తీర్చిదిద్దుతాం**

చెన్నూరు పెద్దచెరువును రూ.17 కోట్లతో సుందరీకరించి పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తామని చెప్పారు. శివ్వారం వద్ద ఉన్న గోదావరి మొసళ్ల మడుగును కూడా పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. పట్టణంలో రూ.30 కోట్లతో అమృత్ 2.0 పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అక్టోబర్ మొదటి వారంలో 100 పడకల ఆసుపత్రిని ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

**ఆలయాల అభివృద్ధికి రూ.1,000 కోట్లు**

రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం రూ.1,000 కోట్లు కేటాయించి పనులు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి అభివృద్ధి పనులను పూర్తి చేయడమే లక్ష్యమన్నారు. కాళేశ్వరం, ధర్మపురి, బాసర, భద్రాచలం, కోటిలింగాల క్షేత్రాలతో పాటు చెన్నూరులోని ప్రముఖ శ్రీ అంబా అగస్త్యేశ్వర ఆలయాన్ని పునర్నిర్మించి సమగ్రంగా అభివృద్ధి చేస్తున్నట్లు వెల్లడించారు.




## గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపులను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి: ఎస్సై నరేష్

### నిమజ్జన ఊరేగింపులలో డీజేలు పూర్తిగా నిషేధం

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** మందమర్రి పట్టణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు, నిమజ్జన ఊరేగింపులను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా నిర్వహించాలనీ స్థానిక డీజే, సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లతో మంగళవారం ఎస్సై నరేష్ అవగాహన సదస్సు హెచ్చరిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గణేష్ ఉత్సవాల వేళ శబ్ద కాలుష్యం కాకుండా చూడటం, ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, విద్యార్థులు, రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండటం పోలీస్ శాఖ యొక్క ముఖ్య ప్రాధాన్యత అని అన్నారు. ఉత్సవాల్లో నిమజ్జన ఊరేగింపులలో డీజే శబ్ద వ్యవస్థల వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని తెలిపారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా, ఈ సమావేశం అనంతరం స్థానిక డీజే,సౌండ్ సిస్టమ్ ఆపరేటర్లను భారతీయ నాగరిక్ సురక్ష సంహిత కింద తగిన నివారణ చట్టాల ప్రకారం ఎమ్మార్వో ఎదుట ప్రవేశపెట్టి ఫార్మల్ బైండ్-ఓవర్ ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొన్నారు. అనంతరం ప్రజలకు గణేష్ మండలి నిర్వాహకులకు ఉత్సవమూర్తుల స్థాపన నుండి నిమజ్జనం వరకు ఎక్కడా కూడా డీజే లను ఉపయోగించకూడదని నిబంధనలను అతిక్రమించి డీజే లను ఉపయోగిస్తే సదరు సౌండ్ సిస్టమ్ పరికరాలను సీజ్ చేయడమే కాకుండా, నిర్వాహకులు ఆపరేటర్లపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. భక్తులు గణేష్ మండలి సభ్యులు పోలీసు శాఖకు సహకరించి, పండుగను భక్తిశ్రద్ధలతో, ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని తెలిపారు.

## మెగా జాబ్ మేళాకి ముమ్మర ఏర్పాట్లు

### ఏర్పాట్లపై అధికారులకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి



**కోదాడ సెప్టెంబర్ 15 ( క్రైమ్ మిర్రర్ ):** సెప్టెంబర్ 19న కోదాడలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లపై మంగళవారం కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీతో పాటు వివిధ శాఖలకు చెందిన అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అధికారులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల రిజిస్ట్రేషన్, కంపెనీల ప్రతినిధులకు అవసరమైన సౌకర్యాలు, వాహనాల పార్కింగ్, తాగునీరు, భద్రత, ట్రాఫిక్ నియంత్రణ తదితర అంశాలపై సమీక్షించారు. జాబ్ మేళాకు పెద్ద సంఖ్యలో యువత హాజరయ్యే అవకాశం ఉన్నందున శాఖల వారీగా బాధ్యతలు కేటాయించి సమన్వయంతో పనిచేయాలని అధికారులను సూచించారు. అర్హత కలిగిన ప్రతి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు అందేలా జాబ్ మేళాను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో నియోజకవర్గ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జాబ్ మేళా కాదు. బూటకపు మేళా!

### కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే పద్మావతిపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే జాబ్ మేళా అనే బూటకపు నాటకం

### జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తూ.. ప్రభుత్వ ఉద్యోగాల భర్తీని పక్కన పెట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం

### మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్




**కోదాడ, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్):** రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మరియు స్థానిక ఎమ్మెల్యేపై ప్రజల్లో పెరుగుతున్న వ్యతిరేకతను, వారి వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకే 19వ తేదీన 'జాబ్ మేళా' పేరుతో బూటకపు నాటకానికి తెరతీశారని కోదాడ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ తీవ్రంగా విమర్శించారు. కోదాడలోని తన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీరుపై, కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలపై ధ్వజమెత్తారు.

కోదాడ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతకు ఒక విషయాన్ని స్పష్టం చేయాలనుకుంటున్నానని, జాబ్ మేళాలకు తాము వ్యతిరేకం కాదని, అయితే జాబ్ మేళాల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న రాజకీయ మోసాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగాలు ఇవ్వకుండా, ప్రైవేట్ ఉద్యోగాల పేరుతో యువతను మభ్యపెట్టడానికే ఈ జాబ్ మేళా నిర్వహిస్తున్నారని ఆరోపించారు. కేవలం సిమ్ కార్డులు అమ్మే ఉద్యోగాలు, సూపర్ మార్కెట్లు, పెట్రోల్ బంకులు, సిమెంట్ ఫ్యాక్టరీల్లో రోజువారీ కూలీ పనులను రూ.10 వేల నుంచి రూ.15 వేల జీతాలకు ఉద్యోగాలుగా చూపుతూ యువతను మోసం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నో సంవత్సరాలుగా ఎమ్మెల్యేగా, ఎంపీగా, ఇప్పుడు మంత్రిగా కొనసాగుతున్న ఉత్తమ్ కుమార్ రెడ్డి హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని సిమెంట్ పరిశ్రమల్లో స్థానిక నిరుద్యోగ యువతకు ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు ఇప్పించారో ప్రజలకు వెల్లడించాలని బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. ఒక ప్రైవేట్ కార్యక్రమమైన ఈ జాబ్ మేళా కోసం జిల్లా కలెక్టర్, ఎస్పీ మొదలుకొని కింది స్థాయి గ్రామ కార్యదర్శి వరకు ప్రభుత్వ అధికారులను వినియోగించడం దారుణమని అన్నారు. ప్రభుత్వ జీతాలు తీసుకునే అధికారులు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఎందుకు ఊడిగం చేయాలని ప్రశ్నించారు. సింగరేణి సంస్థ జూ= ఫండ్స్ నిధులతో కార్యక్రమం నిర్వహిస్తూ రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని ఆరోపించారు. గతంలో హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాకు వేలాది మంది నిరుద్యోగులు హాజరైతే కేవలం 300 మందికే ఆఫర్ లెటర్లు ఇచ్చారని, అందులో 100 మంది కూడా నియామకం కాలేదని పేర్కొన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే గత జాబ్ మేళాలో ఎంతమందికి, ఏయే కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చారో వెంటనే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులకు నెలకు రూ.4,000 భృతి ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. ఏడాదికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామన్న రేవంత్ రెడ్డి హామీ ఏమైందని ప్రశ్నించారు. పకోడీలు వేసుకోవడం, బజ్జీలు అమ్ముకోవడం ఉద్యోగం కాదని గతంలో ఎద్దేవా చేసిన నాయకులు, ఇప్పుడు చదువుకున్న యువతను చిన్నచిన్న కూలీ పనులకు పంపడాన్ని ఏమనాలని ప్రశ్నించారు. నీటిపారుదల శాఖలో 300 లష్కర్ పోస్టులను ఒక్కొక్కటి రూ.3 లక్షల చొప్పున అమ్ముకున్నారని, స్థానికులకు అవకాశాలు ఇవ్వకుండా అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. కోదాడ పట్టణాన్ని శుభ్రం చేయడానికి 70 మంది మున్సిపల్ కార్మికులను పనిలోకి తీసుకుని, వారి వద్ద తలా రూ.2 లక్షలు వసూలు చేశారని ఆరోపించారు. ఇప్పుడు వారికి కనీసం జీతాలు ఇవ్వకుండా రోడ్డున పడేసి తీవ్ర నిరాశకు గురిచేశారని అన్నారు. కోదాడలో (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పేరుతో నాణ్యత లేని పైపులు వేసి కోట్లు దండుకుంటున్నారని ఆరోపించారు. కాల్వల్లో రైతులకు సాగునీరు అందడం లేదని, కరెంటు కోతలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్షలు నిర్వహించడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ నాయకులు తమ అవినీతిని, వైఫల్యాలను దాచుకోవడానికి ఆడుతున్న ఈ జాబ్ మేళా నాటకాలను యువత, నిరుద్యోగులు గమనించాలని, వారి మాయమాటలకు మోసపోవద్దని మల్లయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ నయీమ్, అనంతగిరి మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నల్ల భూపాల్ రెడ్డి, 9వ వార్డు కౌన్సిలర్ చీమ నరేష్, కోదాడ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, కోదాడ పట్టణ మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు, నడిగూడెం మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనంతుల ఆంజనేయులు గౌడ్, కోదాడ మండలం బీఆర్ఎస్ పార్టీ నాయకులు పొట్ట కిరణ్ కుమార్, పిట్టల భాగ్యమ్మ, కోదాటి కృష్ణయ్య, హనుమానాయక్, పి. వీరయ్య, కరీం, బత్తుల ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లంకి శ్రీనివాస్ ఆశయాలు కొనసాగిద్దాం

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం లోని అల్లం దేవి చెరువు గ్రామంలోమాజీ ఎంపీపీ కామ్రేడ్ ఎల్లంకి శ్రీనివాస్ 11 వ వర్ధంతిని ఆయన స్తూపం వద్ద పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య మాట్లాడుతూ ఎల్లంకి శ్రీనివాస్ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారం, పేదల సంక్షేమం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషి స్ఫూర్తిదాయకమని, ఆయన ఆశయాలు కొనసాగించి ముందుకు తీసుకువెళ్లడం ఆయనకు అందించే



నిజమైన నివాళి అని పేర్కొన్నారు. సర్వేల్, మల్లారెడ్డిగూడెం, గుజ్జ, రాజన్న బావి, గొల్లగూడెం , లింగం వారి గూడెం గ్రామాలలో రైతుల ,కూలీలతో గీత కార్మికులు తో మమేకమైన సుపరిచితుడు శ్రీనివాస్ అని గుర్తు చేశారు. ఎవరికి ఏ ఆపద వచ్చినా వెంటనే స్పందించే భావం కలిగిన గొప్ప నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కే శ్రీనివాస్, సిపిఐ మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, సీపీఐ జిల్లా సమితి సభ్యుడు కలకొండ సంజీవ, గీత పనివారల సంఘం నాయకుడు పందుల యాదగిరి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సుర్వి నరసింహ,పల్లె మల్లారెడ్డి, వీరమల్ల యాదయ్య, సర్పంచ్ ముత్యాల అంజయ్య, నాయకులు లాలునాయక్, పల్లె గోపాల్ రెడ్డి, ఇద్దయ్య, భీమనపల్లి గాలయ్య, పల్లె రాములు, గుండు నరసింహ, ప్రజాసంఘాల నాయకులు, శ్రీనివాస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# పాల ధర లీటరుకు 100 రూపాయలు అమ్మాలని నిర్ణయం

**మందమర్రి టౌన్ సెప్టెంబర్ 15 క్రైమ్ మిర్రర్:** పశువులకు మార్కెట్లో ధరలు పెరగడం ,దాణా ఖర్చు విపరీతంగా పెరగడంతో పాల రైతులు నష్టాలు ఎదుర్కొంటున్నారని మంగళవారం మందమర్రి పాల విక్రయ ధారుల సంఘం తెలిపారు. ఈ నేపథ్యంలోనే పాలకు లీటరుకు 100 రూపాయలు అమ్మాలని నిర్ణయం చేయడం జరిగిందని



సంఘం వారు తెలిపారు. ప్రజలు అందరూ రైతులకు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు కుమార్, దేవరనేని సంజీవరావు, గిర్నాటి జనార్ధన్, సృజన్, మల్లేష్, నరేందర్, శ్రావణ్, స్వామి, సుధాకర్, మారుతి, రాములు, రమేష్ పబ్బు తదితరులతో పాటు వివిధ గ్రామాలకు చెందిన పాడి రైతులు పాల్గొన్నారు.

# తైవాన్‌లో భారత సత్తా..

**ఐఐటీ హైదరాబాద్ సంచలన విజయం!**

**టిఈసిఓ అంతర్జాతీయ పోటీలో ఎక్సలెన్స్ అవార్డు**

**రూ.71.5 లక్షల నగదు బహుమతి**






సంగారెడ్డి, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15: ఐఐటీ హైదరాబాద్‌కు చెందిన మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటారు. తైవాన్‌లో నిర్వహించిన టిఈసిఓ ఇంటర్నేషనల్ కాంటెస్ట్–2026లో నలుగురు సభ్యులతో కూడిన ఐఐటీ హైదరాబాద్ బృందం ఎక్సలెన్స్ అవార్డును గెలుచుకుంది. అవార్డుతో పాటు రూ.71.5 లక్షల నగదు బహుమతి అందుకుంది. ప్రపంచవ్యాప్తంగా వచ్చిన 267 దరఖాస్తుల నుంచి ఎంపికైన టాప్–20 ఫైనలిస్టుల్లో భారత్ తరపున ఎంపికైన ఏకైక బృందం ఐఐటీ హైదరాబాద్‌దే. ఈ పోటీలో పూర్తిగా మొదటి సంవత్సరం బీటెక్ విద్యార్థులే పాల్గొనడం విశేషం. ఇతర ఫైనలిస్ట్ బృందాల్లో మాస్టర్స్, పీహెచ్‌డీ విద్యార్థులు కూడా ఉన్నారు. మహక్ గాడియా, రాఫీ మొహమ్మద్, ఉదిత్ మైనీ, యుగ్ నికేష్ గాంధీలతో కూడిన బృందం అధిక తేమ, 70 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత వంటి వాస్తవ పరిస్థితుల్లో పెరోవ్‌స్కైట్ థిన్‌ఫిల్మ్ తయారీ విధానాన్ని మినీ–మాడ్యూల్ స్థాయిలో ప్రదర్శించింది. ఈ ప్రాజెక్టుకు ఐఐటీ హైదరాబాద్ కెమిస్ట్రీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఆశిష్ కులకర్ణి పర్యవేక్షణ అందించారు. ఐఐటీ హైదరాబాద్‌లోని ఐటిఐసి లో ఇంక్యుబేట్ అవుతున్న పవకాహ్ ఎనర్జీ సహకారం కూడా అందించింది. తైవాన్ నేషనల్ యూనివర్సిటీలో అంతర్జాతీయ జ్యూరీ ఎదుట విద్యార్థులు తమ సాంకేతికతను ప్రదర్శించారు. 60 శాతానికి పైగా సాపేక్ష ఆర్ద్రత ఉన్న ఓపెన్–ఎయిర్ పరిస్థితుల్లోనూ పెరోవ్‌స్కైట్ పొర తయారీ ప్రక్రియను విజయవంతంగా ప్రదర్శించడం ప్రాజెక్టు ప్రత్యేకతగా నిలిచింది. ఈ విజయం విద్యార్థుల ఆధ్వర్యంలోని పరిశోధన, అంతరశాఖ విద్య, పరిశ్రమ సహకారం, సుస్థిర ఇంధన సాంకేతికతలపై ఐఐటి హైదరాబాద్ దృష్టికి నిదర్శనమని సంస్థ డైరెక్టర్ ప్రొ. బి.ఎస్. మూర్తి తెలిపారు. యువ విద్యార్థులకు ప్రారంభ దశలోనే పరిశోధన, ఆవిష్కరణలకు అవకాశాలు కల్పిస్తే వారు అంతర్జాతీయ స్థాయిలో అద్భుత ఫలితాలు సాధించగలరని పేర్కొన్నారు.

## ఇప్పాయిపల్లిలో హిందూ ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు




క్రైమ్ మిర్రర్ కుల్కచర్ల: వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి గ్రామంలో హిందూ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక ప్రతిష్టాపన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచి ఎర్రం పోటీ మల్లేష్ ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి శ్రద్ధలతో గణేశుని పూజించాలని, గ్రామంలోని ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని తెలియజేశారు. అదేవిధంగా ఈ సంవత్సరము వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాను అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పూజారి జనార్ధన స్వామి,హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు జంగం మల్లయ్య, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మాలే రఘు, మాజీ గుండుమల్ల ఆనంద్, మందుల శంకర్, రాఘవేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ కురుంపల్లి నర్సింహులు, ఉప సర్పంచ్ వడ్డే వెంకటయ్య, గ్రామ పెద్దలు పసుల మల్లయ్య, గుండుమల్ల.సంగయ్య, వెన్నచేటి.ఆంజనేయులు, జంగం.కిష్టయ్య, గాదె.మొగులయ్య, బొవాని.నర్సింలు, వెన్నచేటి.నారాయణ,నరేష్, రాజు, ఏంకంటి.బాలయ్య, వాడెల.బాలచంద్రయ్య,శివకుమార్, రామయ్య,గ్రామ భజన భక్త మండలి బృందం తదితరులు పాల్గొన్నారు.

## గణనాథుడి సేవలో.. ప్రజా సేవకుడు!

**పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**నేతాజీ నగర్‌లో అన్నదానంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పలు గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హనుమాన్ వ్యాయామశాల, అంబేద్కర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జేపీ కాలనీ, రామ్ మందిర్ రోడ్డు, చైతన్య నగర్, అంబేద్కర్ యూత్, చాకలిబస్తీ, వర్తక సంఘం, గొల్ల బస్తి, శివాలయం, ప్రభు మందిర్, బండలగూడ ఒరిస్సా టీం, ఏకే ఈవెంట్స్, గోనెమ్మ బస్తి, ముదిరాజ్ బస్తి, మంజీరా క్యాంపస్, నర్ర బస్తి, కమ్మరి బస్తీ తదితర ప్రాంతాల్లోని మండపాల్లో గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. పలువురు మండపాల నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం నేతాజీ నగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పృథ్వీరాజ్ పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొం టూ నిర్వాహకులను అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించేలా సాగాలని పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరుకుంటూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

## గణనాథుడి సేవలో.. ప్రజా సేవకుడు!

**పలు వినాయక మండపాల్లో ప్రత్యేక పూజలు**

**నేతాజీ నగర్‌లో అన్నదానంలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్**







పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15: వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు, జేపీ కాలనీ డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు, ఎండిఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పలు గణనాథ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హనుమాన్ వ్యాయామశాల, అంబేద్కర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీ, జేపీ కాలనీ, రామ్ మందిర్ రోడ్డు, చైతన్య నగర్, అంబేద్కర్ యూత్, చాకలిబస్తీ, వర్తక సంఘం, గొల్ల బస్తి, శివాలయం, ప్రభు మందిర్, బండలగూడ ఒరిస్సా టీం, ఏకే ఈవెంట్స్, గోనెమ్మ బస్తి, ముదిరాజ్ బస్తి, మంజీరా క్యాంపస్, నర్ర బస్తి, కమ్మరి బస్తీ తదితర ప్రాంతాల్లోని మండపాల్లో గణనాథుడిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రతి కుటుంబంలో శాంతి, సౌభాగ్యం వెల్లివిరియాలని పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. భక్తిశ్రద్ధలతో, ఐకమత్యంతో ఉత్సవాలను నిర్వహిస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. పలువురు మండపాల నిర్వాహకులు ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం నేతాజీ నగర్‌లో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పృథ్వీరాజ్ పాల్గొని భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు సేవా కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆధ్యాత్మిక వేడుకలకే పరిమితం కాకుండా ప్రజల్లో ఐకమత్యం, సోదరభావం, సేవా స్ఫూర్తిని పెంపొందించేలా సాగాలని పృథ్వీరాజ్ ఆకాంక్షించారు. గణనాథుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆరోగ్యంగా, ఆనందంగా జీవించాలని కోరుకుంటూ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.



## మట్టి గణపతులే ముద్దు.. 11 ఏళ్లుగా వీDR ఫౌండేషన్ వినూత్న సేవ!

**పర్యావరణహిత వినాయక చవితికి ప్రోత్సాహం**

**భక్తులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాల పంపిణీ**



పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15: పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా ఎండిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గత 11 ఏళ్లుగా కొనసాగుతున్న ఉచిత మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమం ఈ ఏడాది కూడా ఘనంగా నిర్వహించారు. ఎండిఆర్ ఫౌండేషన్ కో–ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో పటాన్‌చెరు పట్టణంలోని వెంకటేశ్వర థియేటర్ సమీపంలోని న్యూ మార్కెట్ వద్ద భక్తులకు ఉచితంగా మట్టి గణపతి విగ్రహాలను అందజేశారు. ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న భక్తులకు ఎండిఆర్ ఫౌండేషన్ కార్యాలయంలో విగ్రహాలను అందజేయడంతో పాటు స్థానిక ప్రజలకు కూడా మట్టి వినాయక విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ.. పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎండిఆర్ ఫౌండేషన్ గత 11 ఏళ్లుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి సహకరించిన స్థానిక ప్రజలకు, మట్టి వినాయక విగ్రహాలను స్వీకరించిన భక్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలందరూ వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న కొలుకుల జైహింద్



కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్): గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని జగద్గిరి గుట్ట డివిజన్ పరిధిలోని అంజయ్య నగర్ రోడ్డు నెంబర్ 5 యూత్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమానికి బి.ఆర్.ఎస్ యువ నాయకులు కొలుకులు జైహింద్ ముఖ్యఅతిథిగా హాజరై గణేశునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జైహింద్ మాట్లాడుతూ ఉత్సవ కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేశారు. హైదరాబాద్ నగరంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు దేశవ్యాప్తంగా ఎంతో పేరు పొందాయని పేర్కొన్నారు. అదేవిధంగా మండపాల నిర్వాహకులు నిమజ్జనం అయ్యేంతవరకు పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా మున్సిపల్ అధికారులకు, పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు గణేష్, నాని, శంకర్, చంద్రశేఖర్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

## విఘ్నేశ్వరుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి

**ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :: వినాయక చవితి శుభసందర్భంగా ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపంలో నిర్వహించిన వినాయక చవితి పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి అల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అదేవిధంగా వినాయక చవితికి ప్రతి సంవత్సరం ఇరువైఒక్క కేజీల లడ్డును ఎల్లమ్మబండ వినాయక భక్త బృందం వారికి అందిస్తున్న ఎం.డి ఖలీల్ ను శాలువాతో సన్మానించారు. కులమతాలకు అతీతంగా ప్రతి సంవత్సరం వినాయకుని లడ్డు ప్రసాదాన్ని అందిస్తున్న ముస్లిం సోదరుడైన ఖలీల్ ను వెంకటేష్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో శశిధర్ పట్వారీ, చిన్నోళ్ల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సంపత్, కటిక రవి, దుర్గేశ్, భవాని, శ్రీకాంత్, యాకయ్య, కృష్ణ, పృథ్వీ, రాము, రవీందర్, వెంకటకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



# అంజనేయ పుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో
# శ్రీ వరసిద్ధి వినాయకుడి ప్రతిష్ఠ

### పది రోజుల పాటు నిత్య అన్నదానం.. ఉచిత కూపన్ డ్రాతో లడ్డూ ప్రసాదం

### పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: అంజనేయ పుత్ర ఎస్టేట్ చైర్మన్ గుర్రాల శ్రీధర్





**మంచిర్యాల, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల పట్టణంలో వినాయక నవరాత్రి ఉత్సవాలు మంగళవారం భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. అంజనేయ పుత్ర ఎస్టేట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండపంలో శ్రీ వరసిద్ధి వినాయకుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అంజనేయ పుత్ర గ్రూప్ చైర్మన్ గుర్రాల శ్రీధర్ భక్తులకు ఉత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి కృపతో సకాలంలో వర్షాలు కురిసి, పంటలు సమృద్ధిగా పండాలని, వ్యాపారాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఉత్సవాల సందర్భంగా మండపాల వద్ద విద్యుత్ భద్రతపై అప్రమత్తంగా ఉండాలని శ్రీధర్ సూచించారు. మండపాల నిర్మాణం, విగ్రహాల రవాణా సమయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

**త్రిమూర్తుల రూపంలో విఘ్నేశ్వరుడు**

ఈ ఏడాది ప్రత్యేక ఆకర్షణగా బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల కలయికను ప్రతిబింబించేలా వినాయకుడి విగ్రహాన్ని రూపొందించినట్లు శ్రీధర్ తెలిపారు. భక్తుల సౌకర్యార్థం మండపం వద్ద పది రోజుల పాటు నిత్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రతిరోజూ ఉదయం 11 గంటలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని, భక్తులు కుటుంబసమేతంగా హాజరై తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. ఉత్సవాల ముగింపు రోజున భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

**ఉచిత కూపన్ డ్రాతో లడ్డూ ప్రసాదం:** సంస్థకు చెందిన వెయ్యిమందికిపైగా ఏజెంట్ ప్రతినిధుల కోసం ఐదు కేటగిరీల్లో లడ్డూలను కేటాయించినట్లు శ్రీధర్ తెలిపారు. ఒక్కో కేటగిరికి 10 కిలోల చొప్పున లడ్డూ ప్రసాదం అందించనున్నట్లు చెప్పారు. సాధారణ భక్తులకు ఉచిత కూపన్ డ్రా ద్వారా లడ్డూ ప్రసాదాన్ని అందజేస్తామని వెల్లడించారు. మంచిర్యాల వన్‌టౌన్, టూటౌన్ పరిధిలోని గణేష్ మండపాలకు భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహించే పోటీల్లో తమ సంస్థ తరఫున ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం:** ప్రకృతి పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని శ్రీధర్ పేర్కొన్నారు. తమ సంస్థ ఆధ్వర్యంలో 400 ఎకరాల్లో శ్రీగంధం మొక్కలు నాటి, రానున్న 12 ఏళ్ల పాటు వాటిని సమగ్ర అడవి తరహాలో పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ, వినియోగదారులకు అందుబాటు ధరల్లో ప్లాట్లను అందిస్తున్నామని వివరించారు.



# సెప్టెంబర్ 17న మరిపడిగలో సిపియం బహిరంగ సభ

**గుండాల, క్రైమ్ మిర్రర్ :-** వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సంధర్భంగా సెప్టెంబర్17న గుండాల మండలం మరిపడిగ గ్రామంలో జరిగే సిపియం బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపియం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు ప్రజలను కోరారు.మంగళవారం మరిపడిగ గ్రామంలో బహిరంగ సభ కరపత్రాలు మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి యం.డి.జహాంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుకామ్రేడ్ కల్లూరి మల్లేశంతో పాటు ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ బృందం హాజరవుతారని తెలిపారు.సభలో మేధావులు,గ్రామ పెద్దలు,యువత,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గుండాల మండల కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ అనంతుల అంజయ్య,పెద్ద రామయ్య,ఎం.డి. ఖలీల్,అడ్వకేట్ బోయిని హన్మంతు,కొలిచెలిమి అబ్బయ్య,కాడబోయిన సత్తయ్య,బండారు సాలమ్మ మరికొందరు పాల్గొన్నారు.వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల ముగింపు సంధర్భంగా సెప్టెంబర్17న గుండాల మండలం మరిపడిగ గ్రామంలో జరిగే సిపియం బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపియం జిల్లా కమిటీ సభ్యుడు మద్దెపురం రాజు ప్రజలను కోరారు.మంగళవారం మరిపడిగ గ్రామంలో బహిరంగ సభ కరపత్రాలు మండల కమిటీ ఆధ్వర్యంలో విడుదల చేశారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జిల్లా కార్యదర్శి యం.డి.జహాంగీర్,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కల్లూరి మల్లేశంతో పాటు ప్రజా నాట్యమండలి జిల్లా కమిటీ బృందం హాజరవుతారని తెలిపారు.సభలో మేధావులు,గ్రామ పెద్దలు,యువత,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) గుండాల మండల కమిటీ సభ్యులు మాజీ ఉపసర్పంచ్ అనంతుల అంజయ్య,పెద్ద రామయ్య,ఎం.డి. ఖలీల్,అడ్వకేట్ బోయిని హన్మంతు,కొలిచెలిమి అబ్బయ్య,కాడబోయిన సత్తయ్య,బండారు సాలమ్మ మరికొందరు పాల్గొన్నారు.

# రామకృష్ణ కాలనీలో ఘనంగా గణపతి నవరాత్రులు

### పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలి

### రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురందర్ రెడ్డి



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానంద నగర్ డివిజన్ రామకృష్ణ వీధిలో గణపతి నవరాత్రుల ఉత్సవాలు రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ ఆర్కే యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి యూత్ కమిటీ సభ్యులు కమిటీ సభ్యులు నందు, అశ్విత్, రోహిత్, రిత్విక్, డాక్టర్ క్రాంతి కుమార్, కళ్యాణ్, చంగల్ రెడ్డి, జి ప్రసాద్, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, సుధాకర్, మహిళలు మంజుల లక్ష్మి, అన్నపూర్ణ, సుభాషిని, సునీత, కరుణ తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుమారు 500 మంది మహిళలు, పిల్లలు, పెద్దలు పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి ఆశీస్సులు తీసుకొని, తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రతి రోజు సాయంత్రం 7:30 నుండి పూజలు నిర్వహిస్తామని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకోవాల్సిందిగా కోరుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు, మహిళలకు, కమిటీ సభ్యులకు, యూత్ కమిటీ సభ్యులకు, ప్రతి ఒక్కరికి పేరుపేరునా అధ్యక్షుల పురేందర్ రెడ్డి ప్రత్యేక అభినందనలు తెలిపారు.



# దొంగ ఫోన్లు కొనుగోలు చేస్తే కఠిన చర్యలు

### భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్

### మొబైల్ షాప్ యజమానులకు భద్రాచలం డిఎస్పీ హెచ్చరిక.



**భద్రాచలం/ భద్రాద్రి... సెప్టెంబర్ 15:** దొంగిలించిన మొబైల్ ఫోన్లను కొనుగోలు చేసినా లేదా సరైన పత్రాలు లేకుండా వాటి సాఫ్ట్‌వేర్ మార్చినా చట్టపరంగా తీవ్ర చర్యలు ఉంటాయని భద్రాచలం డిఎస్పీ అరుణ్ కుమార్ హెచ్చరించారు. ఇటీవల భద్రాచలం డివిజన్ వ్యాప్తంగా వరుసగా సెల్ ఫోన్లు అపహరణకు గురవుతున్న నేపథ్యంలో, మంగళవారం ఆయన పట్టణంలోని సెల్ ఫోన్ హోల్‌సేల్ మరియు రిటైల్ వ్యాపారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ... ఎలాంటి నిర్ధారణ పత్రాలు (బిల్ /ఐడి ) లేకుండా సెల్ ఫోన్లు రిపేర్ లేదా అన్ లాక్ కోసం వస్తే, వ్యాపారులు వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని సూచించారు. అధిక లాభాలు లేదా డబ్బులకు ఆశపడి దొంగ ఫోన్ల సాఫ్ట్‌వేర్లు మార్చడం, ఐఎంఈఐ (ఇమెయిఐ) సంఖ్యలను వేరొకదానికి మార్చడం వంటి చర్యలకు పాల్పడితే దొంగతనాలకు ప్రోత్సహించినట్లేనని స్పష్టం చేశారు. ఇలాంటి అక్రమాలకు పాల్పడే వ్యాపారులను కూడా నేరంలో భాగస్వాములుగా భావించి, చట్టప్రకారం దొంగలుగానే పరిగణించి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తేల్చి చెప్పారు. వ్యాపారులు పోలీసులకు సహకరించి, నేరాల నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు.

# రోగుల సంరక్షణలో నాణ్యతే ప్రధానం

### సమర్థవంతమైన వైద్య సేవలే లక్ష్యం: ఉప జిల్లా వైద్యాధికారి డాక్టర్ సుధాకర్ నాయక్

### నస్పూర్ పీహెచ్‌సీ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో రోగి భద్రతా దినోత్సవం



**మంచిర్యాల సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్):** రోగుల భద్రత, సురక్షిత వైద్య సంరక్షణకు ప్రాధాన్యమిస్తూ సిబ్బంది బాధ్యతాయుతంగా సేవలందించాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ సూచించారు. ప్రపంచ రోగి భద్రతా దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం, నస్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కార్యాలయంలో డాక్టర్ సుధాకర్ నాయక్, నస్పూర్ పీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ వెంకటేష్ కార్యక్రమాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా డాక్టర్ సుధాకర్ నాయక్ మాట్లాడుతూ.. ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా రోగి భద్రతా వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఉపకేంద్రాలు, బస్తీ దవాఖానాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.అసంక్రమణ వ్యాధులను తొలిదశలోనే గుర్తించి, సకాలంలో చికిత్స అందించడంతో పాటు వైద్యులు సూచించిన మందులను క్రమం తప్పకుండా వినియోగించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అనారోగ్యంతో ఆసుపత్రులకు వచ్చే రోగుల పట్ల వైద్యులు, పారామెడికల్, ఆశా సిబ్బంది తక్షణమే స్పందించి అవసరమైన పరీక్షలు, వైద్య సేవలు అందించాలని తెలిపారు.ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో రోగులకు తాగునీరు, కూర్చునేందుకు సౌకర్యం కల్పించడంతో పాటు గర్భిణులు, బాలింతలకు ప్రత్యేక వసతులు అందుబాటులో ఉంచాలని సూచించారు. అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు వీల్‌చైర్లు, స్ట్రెచర్లు సిద్ధంగా ఉంచాలని, రోగుల తరలింపులో సిబ్బంది సమయపాలన పాటించాలని తెలిపారు.ఆసుపత్రులకు వచ్చే రోగులు ఒంటరిగా కాకుండా బంధువులను వెంట తీసుకురావాలని కోరారు. వైద్యులు సూచించిన సలహాలను పాటిస్తూ మందులను క్రమం తప్పకుండా తీసుకోవాలని సూచించారు.జిల్లా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, రషీద్, సీహెచ్‌ఓలు కాకిరాల వెంకటేశ్వర్లు, పుట్ట సత్తయ్య, డీపీఓ ప్రశాంతి, రాజ్‌కుమార్, నీలిమ, ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు. నస్పూర్ పీహెచ్‌సీలో సీనియర్ నర్సింగ్ అధికారి కవిత, ఆరోగ్య కార్యకర్తలు వెంకట్, సునీల్, ఆశా కార్యకర్తలు, రోగులు పాల్గొన్నారు.




# గణపతి నవరాత్రులను శాంతియుత వాతావరణం లో జరుపుకోవాలి

### మూసాపేట్ మాజీ కార్పోరేటర్,నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 15 (క్రైమ్ మిర్రర్) :** గణపతి నవరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా మూసాపేట్ నవయువక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుని వద్ద మూసాపేట్ మాజీ సర్పంచ్, నవయువక యూత్ అసోసియేషన్ వ్యవస్థాపకులు తూము శ్రీనివాస్ రావు, మూసాపేట్ మాజీ కార్పోరేటర్, నవయువక యూత్ అసోసియేషన్ అధ్యక్షులు తూము శ్రావణ్ కుమార్ ముఖ్య అతిథులకు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి తూము వేణు, తూము వెంకటేష్, తూము నర్సింగ్, తూము శ్రీనివాస్, వినయ్, శ్యామ్, బాబు రావు, వేణు, వాసు, రాము, శ్రీధర్ వెంకటేష్, శ్రీనివాస్, నోముల సుందర్, మనోజ్, గణేష్, రాహుల్, సచిన్, రాము, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డుపై సంతకు చెక్..

**వ్యాపారులకు ప్రత్యామ్నాయ బాట!**

**సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేస్-2 ఎదురుగా ప్రభుత్వ స్థల పరిశీలన**

**చిరు వ్యాపారుల పొట్టకొట్టకుండా.. ట్రాఫిక్ సమస్యకు శాశ్వత పరిష్కారం**

**చిరు వ్యాపారులకు తుమ్మల పాండురంగారెడ్డి బాసట**



అమీన్‌పూర్, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి సెప్టెంబర్ 15: అమీన్‌పూర్ గ్రామంలో గురువారం, ఆదివారం నిర్వహించే వారపు సంతతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో మార్కెట్ వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేయవద్దంటూ జీహెచ్ఎంసీ సిబ్బంది హెచ్చరించడంతో జీవనోపాధిపై ఆందోళనకు గురైన వ్యాపారులు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిని ఆశ్రయించారు. వ్యాపారుల సమస్యను విన్న తుమ్మల పాండురంగారెడ్డి.. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, చిరు వ్యాపారుల జీవనోపాధికి భంగం కలగకుండా పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన రహదారులపై మార్కెట్లు నిర్వహించడం వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అమీన్‌పూర్ నుంచి నవ్య చౌరస్తాకు వెళ్లే మార్గంలోని సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేస్-2 ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. మార్కెట్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న స్థలాన్ని గుర్తించి, జేసీబీలతో చదును చేయించి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మార్కెట్‌కు అవసరమైన విద్యుత్ లైట్లను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గత రెండు, మూడు వారాలుగా రోడ్లపై దుకాణాలు వేయవద్దంటూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వ్యాపారులు తెలిపారు. ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితిలో తుమ్మల పాండురంగారెడ్డిని ఆశ్రయించగా, తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాన్ని చూపించారని కృతజ్ఞతలు తెలిపారు. స్థలాన్ని శుభ్రం చేయించి లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం తమకు ఎంతో భరోసా కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, దశరథ్, స్థానిక నాయకులు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు. అమీన్‌పూర్ గ్రామంలో గురువారం, ఆదివారం నిర్వహించే వారపు సంతతో ప్రధాన రహదారిపై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడుతున్న నేపథ్యంలో మార్కెట్ వ్యాపారులకు ప్రత్యామ్నాయ స్థలం కేటాయించే దిశగా చర్యలు ప్రారంభమయ్యాయి. రోడ్లపై దుకాణాలు ఏర్పాటు చేయవద్దంటూ జీహెచ్ఎంసీ సిబ్బంది హెచ్చరించడంతో జీవనోపాధిపై ఆందోళనకు గురైన వ్యాపారులు అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డిని ఆశ్రయించారు. వ్యాపారుల సమస్యను విన్న తుమ్మల పాండురంగారెడ్డి.. ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, చిరు వ్యాపారుల జీవనోపాధికి భంగం కలగకుండా పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందన్నారు. ప్రధాన రహదారులపై మార్కెట్లు నిర్వహించడం వల్ల వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం అమీన్‌పూర్ నుంచి నవ్య చౌరస్తాకు వెళ్లే మార్గంలోని సాయిరామ్ ఎన్‌క్లేవ్ ఫేస్-2 ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు. మార్కెట్ ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న స్థలాన్ని గుర్తించి, జేసీబీలతో చదును చేయించి వ్యాపారులకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. మార్కెట్‌కు అవసరమైన విద్యుత్ లైట్లను కూడా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. గత రెండు, మూడు వారాలుగా రోడ్లపై దుకాణాలు వేయవద్దంటూ అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని వ్యాపారులు తెలిపారు. ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితిలో తుమ్మల పాండురంగారెడ్డిని ఆశ్రయించగా, తమ సమస్యను వెంటనే పరిష్కరించేందుకు ప్రత్యామ్నాయ ప్రభుత్వ స్థలాన్ని చూపించారని కృతజ్ఞతలు తెలిపారు. స్థలాన్ని శుభ్రం చేయించి లైట్లు ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం తమకు ఎంతో భరోసా కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కృష్ణ, ఉపేందర్ రెడ్డి, దశరథ్, స్థానిక నాయకులు, మార్కెట్ వ్యాపార సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# వినాయక చవితి వేడుకలు శాంతియుతంగా జరుపుకోవాలి

**మునుగోడు ఎస్సై శోభన్ బాబు**

**శాంతి సామరస్యం సురక్షితం పోస్టర్ ఆవిష్కరణ**

**పోలీస్ శాఖ అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి**

**మండపం వద్ద ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు ఉండాలి**

**డీజే సౌండ్ నిషేధం**



మునుగోడు క్రైమ్ మిర్రర్: వినాయక చవితి వేడుకలు ప్రశాంతమైన వాతావరణంలో జరుపుకోవాలని,ప్రతి ఒక్కరు పోలీస్ స్టేషన్ లో మండపం యొక్క వివరాలను అందించాలని మునుగోడు ఎస్సై ఏం శోభన్ బాబు తెలిపారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ మరియు మునుగోడు పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల సందర్భంగా గణపతి మండప నిర్వాహకులకు జారీ చేసిన ముఖ్యమైన సూచనలతో శాంతి - సామరస్యం - సురక్షితం పోస్టర్ ఆవిష్కరించారు.ఈ సంవత్సరం గణేష్ వేడుకలను పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించిన తర్వాత, పోలీస్ శాఖ అనుమతితో ప్రశాంతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఎస్సై శోభన్ బాబు సూచించారు.గణేష్ మండపం ఏర్పాటు చేసినవారు ప్రతి ఒక్కరు సంబంధిత పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. డిజే సౌండ్స్ మరియు అధిక శబ్దంతో మ్యూజిక్ ప్లే చేయకూడదు.శబ్ద కాలుష్యం వల్ల పక్షులు, జంతువులు,వృద్ధులు మరియు రోగులు ఇబ్బందులు పడతారు.విద్యుత్ వైరింగ్, జనరేటర్ మరియు లైట్ల ఏర్పాటులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.రహదారులపై ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాల రాకపోకలను నియంత్రించాలి.రోడ్లపై వాహనాలను నిలిపివేయకూడదు.దీపం చుట్టూ మరియు లడ్డు విషయంలో జాగ్రత్తలు వహించాలి.మండపంలో ఎప్పుడూ ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు ఉండేలా చూసుకోవాలి. మండపం చుట్టుపక్కల పరిశుభ్రత పాటించాలి. వాలంటీర్ల సహాయంతో భక్తులకు క్యూ లైన్ ఉండేలా చూసుకోవాలి.ఎలాంటి సమస్యలు ఉన్నా వెంటనే పోలీస్ స్టేషన్‌కు సంప్రదించాలి.మీ సమాచారం - మీ బాధ్యతగణేష్ వేడుకల సమాచారాన్ని పోలీస్ స్టేషన్‌కు అందించడానికి గణేష్ అప్లికేషన్ పోర్టల్ ద్వారా వెబ్‌సైట్: https://policeportal.tspolice.gov.in అత్యవసర సహాయం కోసం 112 వివరాలను తెలుపగలరని తెలిపారు.పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# మహ్మదా పురంలో వికసిత్ గ్రామపంచాయతీ పనుల ప్రణాళికపై గ్రామసభ



**క్రైమ్ మిర్రర్,నాంపల్లి :** నాంపల్లి మండలం పరిధిలోని మహ్మదాపురం గ్రామ పంచాయతీని మోడల్ గ్రామ పంచాయతీగా ఎంపిక చేసిన నేపథ్యంలో, వికసిత్ గ్రామపంచాయతీ అభివృద్ధి పనుల ప్రణాళిక రూపకల్పన కోసం మంగళవారం గ్రామసభ నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొమ్ము సంతోష అధ్యక్షతన జరిగిన గ్రామసభకు ముఖ్య అతిథిగా నాంపల్లి ఎంపీడీ ఓ పీ వీ ఎస్ రామ కృష్ణ శర్మ హాజరయ్యారు.గ్రామసభలో వీ బీ జీ రాంజీ పథకం ద్వారా అమలు చేయనున్న అభివృద్ధి పనులను అన్ని శాఖల సమన్వయంతో గుర్తించడంపై చర్చించారు. గ్రామంలోని ప్రతి వార్డులో పర్యటించి ప్రజల సమస్యలు, అవసరాలను గుర్తించడంతో పాటు, గ్రామస్తుల సహకారంతో సోషల్ మ్యాప్ రూపొందించి గ్రామంలోని ఇళ్లను గుర్తించారు. ప్రతి ఇంటికి సంబంధించి ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు లేని కుటుంబాలను కూడా గుర్తించే ప్రక్రియ చేపట్టారు. సెప్టెంబర్ 15 నుంచి 21 వరకు గ్రామంలోని సర్వే నంబర్ల వారీగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, రైతులు, గ్రామ ప్రజలకు అవసరమైన పనులను గుర్తించనున్నారు. రైతులకు సంబంధించి ఫారం పండ్లు, పండ్ల తోటలు, పశువుల కొట్టాలు, ఫీడర్ ఛానళ్లు, కందకాలు తదితర పనులతో పాటు మొత్తం 318 రకాల పనుల్లో గ్రామానికి, రైతులకు అవసరమైన పనులను గుర్తించనున్నారు. గుర్తించిన పనులపై సెప్టెంబర్ 19న తుది గ్రామసభ నిర్వహించి, గ్రామసభ ఆమోదం పొందిన అనంతరం పనుల వివరాలతో కూడిన నివేదికను సెప్టెంబర్ 23న జిల్లా కలెక్టర్ ఆమోదం కోసం సమర్పించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ పీ ఓ గుంటుక వెంకటేశం, ఏపీఎం శోభారాణి, ఏ ఈ (ఆర్‌డబ్ల్యూఎస్) వెంకటేశ్వర్లు, సీడీపీవో విజయలక్ష్మి, ఈసీ లింగయ్య, టెక్నికల్ అసిస్టెంట్లు అంజయ్య, భాస్కర్, నాగయ్య, గోపాల్, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, ఉపసర్పంచ్ మారేపల్లి సైదమ్మ, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామస్తులు, మండల స్థాయి అధికారులు, వీబీజీ రాంజీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిట వరం

**సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి**

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు లబ్ధిదారులు పెద్దగోని విష్ణు 34,000, నిజంమొద్దిన్ 10000, బోయ కిరణ్ 34,000 రూపాయల చెక్కులను సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, వార్డు సభ్యులు సూరపల్లి వెంకటేష్, బల్గూరి శివ, కట్ల వనజ భాస్కరాచారి,కారోబార్ పున్నశీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు భూపని బలరాం, రాచకొండ రమేష్ బాబు, గునిగంటి రాజు గౌడ్, నైతికర్ సజ్జన్ లాల్ తదితరులు పాల్గొన్నారు

# సర్వే నంబర్ 52 భూ సమస్యను పరిష్కరించండి

**జాయింట్ కలెక్టర్‌కు తెలంగాణ రైతు సంఘం వినతి**



**క్రైమ్ మిర్రర్, చింతలపాలెం:** చింతలపాలెం మండలం వజినేపల్లి గ్రామంలోని సర్వే నంబర్ 52 భూములకు సంబంధించిన సమస్యను తక్షణమే పరిష్కరించి పట్టాదారులకు న్యాయం చేయాలని కోరుతూ మంగళవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో సూర్యాపేట జిల్లా జాయింట్ కలెక్టర్ బి. హరి సింగ్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి మాట్లాడుతూ వజినేపల్లి, నెమలిపురి గ్రామాల మధ్య భూముల సరిహద్దు వివాదం కారణంగా సర్వే నంబర్ 52లో పట్టాలు పొందిన రైతులు అనేక సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. రెవెన్యూ, అటవీ శాఖల మధ్య నెలకొన్న వివాదాన్ని రైతులపై మోపడం సరికాదన్నారు. గతంలో ప్రభుత్వం పట్టాలు ఇచ్చిన భూములను సాగు చేసుకుంటున్న రైతులకు నూతన పట్టాదారు పాస్‌బుక్కులు, భూ రికార్డుల నమోదులో సమస్యలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయంపై గతంలో కూడా అధికారులు సర్వేలు నిర్వహించినప్పటికీ సమస్య పూర్తిగా పరిష్కారం కాలేదని పేర్కొన్నారు. భూముల వాస్తవ పరిస్థితిని క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించి, రెవెన్యూ, సర్వే, అటవీ శాఖల రికార్డులను సరిపోల్చి స్పష్టమైన సరిహద్దులను నిర్ణయించాలని ఆయన కోరారు. 1967లో ఉన్న రికార్డులు, అనంతరం జరిగిన సర్వేలు, ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వులను పరిశీలించి చట్టబద్ధంగా సమస్యను పరిష్కరించాలన్నారు. వజినేపల్లి సర్వే నంబర్ 52కు సంబంధించిన భూముల సమస్యపై గతంలోనూ అనేకసార్లు రైతులు అధికారులను కలిసిన నేటికీ సమస్య పరిష్కారం కాలేదు అన్నారు. సరిహద్దు వివాదం పరిష్కారం కాకపోవడంతో కొత్త పాస్‌బుక్కుల జారీ నిలిచిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ఏళ్ల తరబడి కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి లేకుండా జాయింట్ కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి, క్షేత్రస్థాయిలో సర్వే చేయించి సర్వే నంబర్ 52 భూ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నెమలిపురి, వజినేపల్లి గ్రామ రైతులు కొండవీటి విజయకుమార్, ముకుంద, రమేష్ బాబు, వీరమల్ల కిషోర్, స్వామిని, తులసి, బడే వెంకటేశ్వరరావు, ధరావత్ కోమటి, బానావత్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హైదర్‌గూడ బీజేఆర్ కమ్యూనిటీలోని గణనాథుడికి ఘనంగా పూజలు

గండిపేట(క్రైమ్ మిర్రర్): అత్తాపూర్ సర్కిల్ హైదర్‌గూడలోని డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి భక్తులు భక్తిశ్రద్ధలతో పూలు నిర్వహించారు. వేదపండితుల మంత్రోచరణల మధ్య గణనాథుడికి పూజలు చేపట్టారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మండపాన్ని వివిధ రకాల పూలు, రంగురంగుల విద్యుత్ దీపాలతో చూడముచ్చటగా అలంకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నిర్వహకులు భారీ ఏర్పాట్లు చేశారు. పూజలల్లో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలను అందజేసి అనంతరం భజన పాటలు ఆలపించారు.





# ‘స్పిరిట్’ వివాదం మళ్లీ రగిలిందా?..

జవవజూఅస్ఖు । పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం ‘స్పిరిట్’ మరోసారి చర్చల్లో నిలిచింది. ఈ సినిమాలో తొలుత కథానాయికగా బాలీవుడ్ స్టార్ హీరోయిన్ దీపిక పదుకొనే పేరు వినిపించిన సంగతి తెలిసిందే. అయితే అనంతరం ఆమె ఈ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంతో పలు ఊహాగానాలు తెరపైకి వచ్చాయి. ఇప్పుడు పారితోషకం, లాభాల్లో వాటా వంటి అంశాలపై జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో ఈ వివాదం మరోసారి సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ‘స్పిరిట్’ చిత్ర నిర్మాతల్లో ఒకరైన ప్రణయ్ రెడ్డి వంగా ఓ ఇంటర్వ్యూలో దీపిక ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవడంపై కొన్ని వ్యాఖ్యలు చేసారు. లాభాల్లో వాటా కోరడం, కొన్ని షరతులు పెట్టడం వంటి అంశాలను ఆయన ప్రస్తావించడంతో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. దీంతో దీపికను విమర్శిస్తూ కొందరు నెటిజన్లు పోస్టులు చేయగా, మరోవైపు ఆమెకు మద్దతుగా కూడా పలువురు స్పందించారు. అయితే ఈ వివాదం ఇక్కడితో ముగిసిపోలేదనే అభిప్రాయం తాజాగా దీపిక చేసిన వ్యాఖ్యలతో కలుగుతోంది. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న దీపిక పదుకొనే సినీ పరిశ్రమలో పురుషులు, మహిళల మధ్య పారితోషకాల్లో ఉన్న వ్యత్యాసంపై మాట్లాడారు. ఈ సందర్భంగా ఓ సినిమా విషయంలో తనకు ఎదురైన అనుభవాన్ని పంచుకున్నారు. ఆ సినిమాలో నటిస్తున్న ఓ స్టార్ హీరోకు నిర్ణయించిన పారితోషకం గురించి తనకు తెలుసని, అయితే కెరీర్ పరంగా తాను కూడా అత్యంత విజయవంతమైన నటినేనని భావిస్తానని దీపిక పేర్కొన్నారు. ఆ హీరో కంటే ఎక్కువ సినిమాలు చేశానని, తన కెరీర్, మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుని తాను కోరుకున్న పారితోషకాన్ని కోట్ చేశానని తెలిపారు. అయితే హీరోకు భారీ పారితోషకం చెల్లిస్తున్నామని, తనకు అడిగినంత మొత్తం ఇవ్వడానికి బడ్జెట్ లేదని ఆ సినిమా టీమ్ చెప్పిందని దీపిక వెల్లడించారు. దీంతో ఆ ప్రాజెక్ట్ నుంచి తప్పుకోవాలని తాను నిర్ణయించుకున్నట్లు చెప్పారు. ఈ వ్యాఖ్యలు ఏ సినిమా గురించి అని ప్రశ్నించగా, ఆ ప్రాజెక్ట్ పేరును బహిరంగంగా చెప్పడానికి దీపిక నిరాకరించారు. తాను సినిమా పేర్లు బయటపెట్టి మాట్లాడే వ్యక్తిని కాదని ఆమె స్పష్టం చేశారు. అవకాశం చేజారిపోతుందనే భయంతో చాలామంది హీరోయిన్లు పారితోషకం విషయంలో రాజీ పడుతుంటారని, అందుకే మహిళలు కూడా తమ పారితోషకం విషయంలో మరింత స్పష్టతతో, ధైర్యంగా ఉండాల్సిన అవసరం ఉందని దీపిక అభిప్రాయపడ్డారు.

# కియారాకు సౌత్ కలిసిరావట్లేదా?



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ కియారా అద్వానీకి సౌత్ సినిమా పెద్దగా కలిసి రావడం లేదనే టాక్ వినిపిస్తోంది. అప్పట్లో కొరటాల శివ దర్శకత్వంలో సూపర్‌స్టార్ మహేశ్‌బాబు సరసన నటించిన ‘భరత్ అనే నేను’ చిత్రం మాత్రమే దక్షిణాదిలో ఆమెకు మంచి విజయాన్ని అందించింది. ఆ తరువాత దక్షిణాదిన ఆమె సినిమా చేసిన ప్రతిసారి ఏదో తేడా కొడుతోంది. అప్పట్లో మెగాపవర్ స్టార్ రామ్‌చరణ్‌తో చేసిన ‘వినయ విధేయ రామ’, తరువాత అదే హీరోతో చేసిన ‘గేమ్ ఛేంజర్’ చిత్రాలు నిరాశపరిచాయి. తాజాగా పాన్ ఇండియా రాకింగ్ స్టార్ యశ్ సరసన నటించిన ‘టాక్సిక్’ కూడా ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేదనే టాక్ వస్తోంది. దీంతో ‘భరత్ అనే నేను’ మినహా సౌత్‌లో కియారా సినిమాలు అన్నీ వరుసగా నిరాశపరుస్తున్నాయి. ఇక త్వరలోనే కోలీవుడ్‌లోకి అడుగుపెట్టనుంది ఈ భామ. ఓ తమిళ సినిమాకు ఓకే చెప్పానని.. త్వరలో వివరాలు వెల్లడిస్తానని ఇటీవల టాక్సిక్ సినిమా ప్రచారంలో తెలిపింది. ఇక మరోవైపు ముంబైలో సముద్రానికి ఎదురుగా ఓ కొత్త ఫ్లాట్‌ను కియారా కొనుగోలు చేసింది. దాని ఇంటీరియర్ పనుల కోసం కొంతకాలం సినిమాలకు విరామం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది.

# రాఖీ యాడ్ వివాదం..

## ట్రోలర్స్‌కి మరోసారి కౌంటరిచ్చిన కృతి సనన్



రాఖీ పర్వదినం సందర్భంగా ప్రముఖ బాలీవుడ్ నటి కృతి సనన్ నటించిన ఓ ఆభరణాల ప్రకటన సోషల్ మీడియాలో ఇటీవల తీవ్ర వివాదానికి దారితీసిన సంగతి తెలిసిందే. ఆ యాడ్‌లో కృతి ధరించిన దుస్తులు, అలాగే పెంపుడు కుక్కకు రాఖీ కట్టడంపై కొందరు నెటిజన్లు తీవ్ర విమర్శలు గుప్పించారు. అయితే ఈ ట్రోలింగ్‌పై కృతి సనన్ తాజాగా సోషల్ మీడియా వేదికగా మరోసారి గట్టి కౌంటర్ ఇచ్చారు. తన సోదరి నపుర్ సనన్‌తో కలిసి రాఖీ పండుగను జరుపుకున్న ఫొటోను ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న కృతి ఒక పోస్ట్ పెట్టింది. ఈ ఫొటోలో ఇద్దరి చేతులు మాత్రమే కనిపిస్తుండగా, ఇద్దరూ ఒకరికొకరు రాఖీలు కట్టుకుని ఉన్నారు. (రాఖీ ఫ్యాషన్ కమిటీ ఇంకా సమావేశంలోనే ఉన్నట్లుంది.. కానీ మేం మాత్రం అసలైన విషయాలపైనే దృష్టి పెట్టాం అంటూ) ఆమె రాసుకొచ్చారు. ఈ పోస్టు ద్వారా తన దుస్తులను విమర్శించిన వారికి ఆమె పరోక్షంగా చురకలంటించారు. అంతకుముందు కూడా మహిళల దుస్తుల ఆధారంగా వారి సంస్కృతిని, సంప్రదాయాలను జడ్జ్ చేయడంపై కృతి తీవ్రంగా స్పందించారు. పండుగలలో ముఖ్యం భావోద్వేగాలే తప్ప దుస్తులు కాదని ఆమె స్పష్టం చేశారు.




# క్షయ్–సైఫ్ యాక్షన్ మూవీ.. ఫుల్ వయొలెంట్‌గా ట్రైలర్

అక్షయ్ కుమార్, సైఫ్ అలీ ఖాన్ లీడ్ రోల్లో వస్తోన్న లేటేస్ట్ మూవీ హైవాన్. ఈ మూవీని ప్రియదర్శన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రాన్ని వెంకట్ నారాయణ, శైలజ దేశాయ్ ఫెన్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తయిన ఈ సినిమా వచ్చే నెల 11న థియేటర్లలో సందడి చేయనుంది. ఈ నేపథ్యంలోనే హైవాన్ ట్రైలర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే మర్డర్స్ నేపథ్యంలోనే ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు తెలుస్తోంది. ఇందులో సన్నివేశాలు చూస్తుంటే ఫుల్ వయొలెంట్‌గా ఉండనుందని అర్థమవుతోంది. అక్షయ్– సైఫ్ మధ్య ఫైట్ సీన్స్ ఈ చిత్రంపై మరింత ఆసక్తి పెంచుతున్నాయి. కాగా.. ఈ చిత్రంలో బోమన్ ఇరానీ, సయామీ ఖేర్, శ్రియా పిల్గాంకర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు.

# అల్లు అర్జున్‌తో లోకేష్ ప్రయోగం ఎందుకు?

లోకేష్ కనగరాజ్ పేరు వినగానే గాజఖ గుర్తుకు వస్తుంది. ఈ దర్శకుడు తీసిన ఖైదీ 2, విక్రమ్ 2, రోలెక్స్ వంటి సినిమాల కోసం అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇలాంటి సమయంలో ఆయన ఆ సినిమాలను పక్కన పెట్టి మరీ ముందుగా ఐకాన్ స్టార్ అల్లు అర్జున్‌తో సినిమా చేయడం ఆసక్తికరంగా మారింది. దానికి కారణం.. దాదాపు ఆరేళ్ల క్రితమే మైత్రీ మూవీ మేకర్స్ లోకేష్‌కు అడ్వాన్స్ ఇచ్చిందట. మరోవైపు అల్లు అర్జున్‌తో సినిమా చేయాలనే ఆలోచన కూడా కొంతకాలంగా ఉందని లోకేష్ ఓ సందర్భంలో వెల్లడించాడు. ఈ రెండు కమిట్‌మెంట్లు ఇప్పుడు కలవడంతో AA23 పట్టాలెక్కింది. ఇక ఖైదీ 2 ఆలస్యానికి ఆ సినిమా హీరో కార్తి షెడ్యూల్స్ కూడా కారణమయ్యాయి. రజినీకాంత్--కమల్ హాసన్ కాంబినేషన్ కోసం లోకేష్ కొంతకాలం పనిచేశారు. కానీ ఎందుకో ఆ ప్రాజెక్ట్ కుదరలేదు. అదే సమయానికి కార్తి కూడా మరో సినిమాకు డేట్స్ ఇచ్చేశాడు. దీంతో లోకేష్‌కు వచ్చిన గ్యాప్‌లో అల్లు అర్జున్ ప్రాజెక్ట్ ముందుకు వచ్చింది. మైత్రీ నిర్మిస్తున్న ౹ూూ23 సినిమాని పాన్ ఇండియా రేంజ్‌లో రూపొందిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే వచ్చిన అనౌన్స్‌మెంట్ వీడియోలో అడవి, గుర్రం, జంతువుల నేపథ్యంలో ఆసక్తికరమైన ప్రపంచాన్ని హింట్ చేశారు. అయితే ఆ సినిమా కథపై మాత్రం ఎలాంటి ఇంకా క్లారిటీ లేదు. LCUతో కనెక్షన్లు లేకుండా లోకేష్ చేస్తున్న ఈ కొత్త ప్రయోగం ఎలా ఉండబోతుందన్నదే ఇప్పుడు ఆసక్తికరం. అల్లు అర్జున్ సినిమా తర్వాత తన తదుపరి సినిమా ఖైదీ 2నే అని లోకేష్ ఇప్పటికే స్పష్టం చేశాడు. అంటే ఇది గాజఖకి బ్రేక్ మాత్రమే.. ముగింపు కాదు!





# నయనతార ఫస్ట్ రెమ్యూనరేషన్ రూ.2,000..? మరి ‘టాక్సిక్’కి ఎంతో తెలుసా?

సౌత్ ఇండియన్ సినీ ఇండస్ట్రీలో స్టార్ హీరోయిన్‌గా నయనతార తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా తన కెరీర్ తొలినాళ్లకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకుంది. తన మొదటి జీతం గురించి వెల్లడించింది. తాజాగా నయనతారను ఆమె తొలి ఉద్యోగం గురించి అడిగారు. దీనికి స్పందించిన నయనతార.. తన మొదటి పని ఓ మ్యాగజైన్ కవర్ షూట్ అని గుర్తుచేసుకుంది. ఓ ఫ్యాషన్ కార్యక్రమం కోసం తనను పిలిచారని తెలిపింది. ఆ సమయంలో తనకు వచ్చిన పారితోషికం కేవలం రూ.2,000 నుంచి రూ.3,000 వరకు మాత్రమే అని నయనతార చెప్పింది. ఆ చిన్న మొత్తంతో ప్రారంభమైన తన కెరీర్.. ఆ తర్వాత దక్షిణాది చిత్ర పరిశ్రమలో అగ్ర కథానాయికగా ఎదిగే స్థాయికి చేరుకోవడం విశేషం. నయనతార చాలా కాలంగా సౌత్‌లో లేడీ సూపర్‌స్టార్‌గా కొనసాగుతున్న విషయం తెలిసిందే. మోడలింగ్ ద్వారా సినీరంగం దృష్టిని ఆకర్షించిన ఆమె 2003లో ‘మనస్సినక్కరే’ సినిమాతో నటిగా సినీ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. మ్యాగజైన్‌లో నయనతార ఫొటోలు చూసిన దర్శకుడు సత్యన్ ఆమెకు తొలి సినిమా అవకాశం ఇచ్చాడు. ఆ తర్వాత ‘అయ్యా’, ‘చంద్రముఖి’ చిత్రాలతో తమిళంలో గుర్తింపు తెచ్చుకుంది. రజనీకాంత్‌తో చేసిన చంద్రముఖి సినిమా నయనతార కెరీర్‌ను మలుపుతిప్పింది. ఆ తర్వాత తెలుగులో కూడా ఆమె పాపులర్ అయింది. అదే టైమ్‌లో ఫిమేల్ ఓరియంటెడ్ సినిమాల వైపు ఫోకస్ పెట్టింది. అవి సక్సెస్ కావడంతో తిరుగులేని లేడీ సూపర్‌స్టార్‌గా క్రేజ్ సంపాదించుకుంది. వరుస విజయాలతో లేడీ సూపర్‌స్టార్‌గా ఎదిగిన నయనతార 2023లో షారుఖ్ హీరోగా నటించిన ‘జవాన్’తో బాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టింది. నయనతార ప్రస్తుతం ఒక్కో సినిమాకు దాదాపు రూ.10 కోట్ల వరకు రెమ్యూనరేషన్ అందుకుంటున్నట్లు సమాచారం. అంటే.. కేవలం రూ.3 వేలతో మొదలైన ఆమె సినీ ప్రయాణం ప్రస్తుతం కోట్ల రూపాయల పారితోషికం అందుకునే స్థాయికి చేరింది. ఇక పాన్ ఇండియా స్టార్ హీరో యశ్‌తో ఆమె నటించిన టాక్సిక్ సినిమా విడుదలకు సిద్ధమైంది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.